RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

| హైదరాబాద్ | 30 డిసెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:176 |
| --- | --- | --- | --- | --- | --- |



ప్రజాబలం

30 డిసెంబర్ 2025 మంగళవారం

# మొన్న డీకే, నిన్న శశి, ఇవాళ డిగ్గీ

భారత జాతీయ కాంగ్రెస్ ప్రస్తుతం ఒక విచిత్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. బయటి శత్రువుల కంటే, పార్టీ అంతర్గత నేతల వైఖరే అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది. రెస్సెస్, బీజేపీలపై ప్రశంసలు గుప్పించే కాంగ్రెస్ నేతలు రోజురోజుకూ పెరిగిపోతుండటం హస్తం పార్టీ హైకమాండ్‌కు కొత్త తలనొప్పిగా మారింది. కొన్ని రోజుల క్రితం ఆరెస్సెస్‌పై డీకే శివకుమార్ ప్రశంసలు చేయగా.. గత కొంతకాలంగా శశిథరూర్ కూడా బీజేపీని పొగుడుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఆరెస్సెస్‌ను పొగుడుతూ దిగ్విజయ్ సింగ్ పెట్టిన పోస్ట్ పెను సంచలనంగా మారింది. దీంతో కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.కాంగ్రెస్ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ సీఎం దిగ్విజయ్ సింగ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఈ వాదనకు బలం చేకూరుస్తున్నాయి. కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వ్యతిరేకిగా ముద్రపడిన దిగ్విజయ్ సింగ్, హఠాత్తుగా ఆ సంస్థ పనితీరును ఉదాహరణగా చూపడం రాజకీయ వర్గాల్లోనే కాక, సొంత పార్టీలోనూ పెను దుమారం రేపుతోంది.ఉపాధి హామీ పథకం పేరు మార్పు అంశంపై కేంద్రంపై పోరుకు సిద్ధమవుతూ, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం కానున్న తరుణంలో దిగ్విజయ్ సింగ్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ పార్టీని ఇరకాటంలో నెట్టింది. “ఆర్ఎస్ఎస్‌లో నాయకుల పాదాల వద్ద కూర్చున్న ఓ సామాన్య కార్యకర్త.. రాష్ట్రానికి సీఎంగా, దేశానికి ప్రధానిగా ఎలా ఎదిగారో చూడండి. ఇది ఆర్ఎస్ఎస్, బీజేపీలకు ఉన్న సంస్థాగతమైన శక్తి” అంటూ ప్రధాని మోదీ ఫోటోను జత చేస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలు పరోక్ష ప్రశంసల్లా ధ్వనించాయి. నిజానికి దిగ్విజయ్ ఉద్దేశం.. కాంగ్రెస్ పార్టీ కూడా సంస్థాగతంగా అంత బలంగా తయారుకావాలని చెప్పడమే కావచ్చు. ఆ తర్వాత ఆయన.. “నేను ఆర్ఎస్ఎస్, బీజేపీలకు బద్ధ వ్యతిరేకిని” అని వివరణ ఇచ్చినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించాల్సిన సమయంలో, వారి సంస్థాగత నిర్మాణాన్ని కీర్తించడం ద్వారా కార్యకర్తల్లో గందరగోళం సృష్టించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాంగ్రెస్ పార్టీలో ఇలాంటి పరిణామాలు కొత్తేమీ కాదు. ఇటీవల కాలంలో పలువురు సీనియర్ నేతలు బీజేపీకి, ఆరెస్సెస్‌కు సానుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కేరళకు చెందిన సీనియర్ నేత శశిథరూర్ వ్యవహారశైలిపై పార్టీలో ఎప్పటినుంచో అసంతృప్తి ఉంది. ఆయన తరచుగా ప్రధాని మోదీని ప్రశంసించడం, లేదా బీజేపీ విధానాలపై మృదు వైఖరి అవలంబించడం చర్చనీయాంశమైంది. తిరువనంతపురంలో బీజేపీ ఓటు బ్యాంకు పెరగడానికి, లేదా అక్కడ ఆ పార్టీ బలపడడానికి థరూర్ వైఖరే కారణమనే అనుమానాలు సొంత పార్టీ నేతల్లోనే ఉన్నాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వంటి మాస్ లీడర్ ఏకంగా అసెంబ్లీ వేదికగా ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించడం ఆ మధ్య పెద్ద వివాదానికే దారితీసింది. ఇది లౌకికవాద పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధమనే విమర్శలు వచ్చాయి.కాంగ్రెస్ సీనియర్ నేతల ఈ ప్రవర్తన వెనుక అనేక కారణాలు కనిపిస్తున్నాయి. దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న నేతలు, బీజేపీ క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను చూసి, తమ పార్టీలోని సంస్థాగత లోపాలపై అసహనంతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అనే కోణం ఉంది. దిగ్విజయ్ వ్యాఖ్యల్లో ప్రశంస కంటే, కాంగ్రెస్ నాయకత్వానికి మేల్కొనండి అని చెప్పే హెచ్చరిక కూడా ఉండవచ్చు. రాహుల్ గాంధీ ఒకవైపు ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతుంటే, సీనియర్ నేతలు మాత్రం దానికి భిన్నంగా వ్యవహరించడం.. పార్టీలో కమాండ్ అండ్ కంట్రోల్ లోపించిందన్న సంకేతాలను ఇస్తోంది. ఇప్పటికే అనేకమంది కాంగ్రెస్ నేతలు బీజేపీ గూటికి చేరారు. ఇప్పుడు పార్టీలో ఉంటూనే ఇలా వ్యాఖ్యలు చేస్తున్నవారు కూడా భవిష్యత్తులో గోడ దూకే అవకాశం ఉందన్న అనుమానాలు కేడర్‌ను వెంటాడుతున్నాయి.దిగ్విజయ్ సింగ్ ఉద్దేశం ఏదైనప్పటికీ, టైమింగ్ మాత్రం పూర్తిగా బెడిసికొట్టింది. యుద్ధం జరుగుతున్నప్పుడు శత్రువు కత్తి పదునును పొగడడం సొంత సైన్యం మనోధైర్యాన్ని దెబ్బతీయడమే అవుతుంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం జరుగుతున్న సమయంలోనే దిగ్విజయ్ సింగ్ చేసిన ఈ పోస్ట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. 1990వ దశకంలో గుజరాత్ మాజీ సీఎం శంకర్‌సింగ్ వాఘేలా ప్రమాణ స్వీకార వేడుకలో తీసిన ఒక బ్లాక్ అండ్ వైట్ ఫోటోను తాజాగా దిగ్విజయ్ సింగ్ పెట్టిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో యువకుడిగా ఉన్న నరేంద్ర మోదీ , సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ.. పాదాల దగ్గర కింద నేలపై కూర్చుని ఉన్నారు.ఈ ఫోటోను షేర్ చేసిన దిగ్విజయ్ సింగ్.. “ఈ ఫోటో చాలా ప్రభావవంతంగా ఉంది. ఆర్ఎస్ఎస్ స్థాయి కార్యకర్త, జనసంఘ్, బీజేపీ వర్కర్ ఎలా ఎదిగారో ఇది చూపిస్తుంది. పార్టీ అగ్రనాయకుల పాదాల దగ్గర నేలపై కూర్చున్న ఒక సామాన్య కార్యకర్త.. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా.. ఆ తర్వాత దేశ ప్రధానమంత్రిగా ఎదగడం అనేది ఆ సంస్థ శక్తికి నిదర్శనం. జై సియా రామ్” అని తన పోస్ట్‌ను ముగించారు.బీజేపీని సిద్ధాంతపరంగా ఎదుర్కోవాల్సిన సమయంలో, కాంగ్రెస్ సీనియర్లే ఆ పార్టీ సంస్థాగత బలాన్ని కీర్తించడం, పరోక్షంగా బీజేపీ నరేటివ్‌కే మేలు చేస్తోంది. ఈ అంతర్గత గందరగోళాన్ని చక్కదిద్దకపోతే, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఇది మరింత పెద్ద రాజకీయ సవాలుగా మారే ప్రమాదం ఉంది

# మర్పల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ మధుగు రామేశ్వర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి,బాధ్యతలు చేపట్టిన వెంటనే తన మార్పు పాలనను చూపిస్తున్నారు మర్పల్లి,సర్పంచ్ మధుగు రామేశ్వర్ ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు.సమస్యల నిలయంగా ఉన్న చోటి కి వెళ్లిమసీద్ ఏరియా గల మైనారిటీ కాలనీలో గత కొంతకాలంగా తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. దీనికి తోడు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం, కాలనీ అంతా మురికి కూపంగా మారి నడవడానికి కూడా వీలు లేకుండా ఉండేది. పేరుకుపోయిన చెత్తాచెదారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అడ్డంకులను అధిగమించి ముందడుగు వేసి,రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో మా ప్లాట్ పోతుంది,మాకు నష్టం జరుగుతుంది,అంటూ కొంతమంది స్థానికులు ఈ పనులకు వ్యతిరేకత వ్యక్తం చేశారు,అయితే, అక్కడికి చేరుకున్న సర్పంచ్ స్వయంగా వారితో మాట్లాడి, అభివృద్ధి పనుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు,అందరి క్షేమం కోసమే ఈ పనులు చేపడుతున్నామని నచ్చజెప్పి,వారిని ఒప్పించడంలో ఆయన సఫలీకృతమయ్యారు,సమస్య తీవ్రతను గుర్తించిన సర్పంచ్, వెంటనే ట్రాక్టర్లను రప్పించి కాలనీలోని చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేయించారు. అనంతరం అక్కడ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ప్రకటించి, స్వయంగా తన చేతులతో ముగ్గు వేశారు,త్వరలోనే వాటర్ ప్రాబ్లం కూడా పరిష్కరిస్తానని స్థానికులకు భరోసా ఇచ్చారు,అభివృద్ధికి అందరూ సహకరించాలి. మైనారిటీ కాలనీలో మౌలిక వసతుల కల్పనే నా మొదటి ప్రాధాన్యత,మాట ఇచ్చాను,చేసి చూపిస్తాను, అని సర్పంచ్ కొనియాడారు,సర్పంచ్ చూపిన ఈ చొరవను చూసి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న వేగాన్ని చూసి గ్రామంలోని ఇతర ప్రాంతాల వారు కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు,ఈ కార్యక్రమంలో మైనారిటీ పెద్దలు మహమ్మద్ గౌసో దిన్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు...

# శ్రీనివాస శబరి లిక్కర్ మార్ట్ ను ప్రారంభించిన మాజీమంత్రి అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్







**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల శ్రీ శ్రీ సర్కిల్లో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు దేవ భక్తిని కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీనివాస శబరి లిక్కర్ మార్ట్ ను ప్రారంభించిన మాజీ మంత్రి అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవి కిరణ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ నమ్మకమైన మరియు సరసమైన ధరలకు లిక్కర్ ను సరఫరా చేసి ప్రజల మనలను పొందాలని కోరారు కార్పొరేటర్లు నాయకులు దేవభక్తిని కిషోర్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలో గల కార్పొరేటర్లు దండా జ్యోతి రెడ్డి నాగాండ్ల కోటి వల్ల రాజు మరియు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్ ఖమ్మం జూబ్లీ క్లబ్ సెక్రటరీ మోతుకూరి నాగేశ్వరరావు అభిమానులు నాయకులు బంధువులు స్నేహితులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



## ప్రజావాణి కి 167 అర్జీలు

**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి డిసెంబర్ 29:**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీలను అందజేశారు.ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో 167 అర్జీలను ప్రజలు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సంబంధిత శాఖల అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.వి.గణేష్, హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ కన్నం నారాయణ,ఇతర అధికారులు పాల్గొన్నారు.





హైదరాబాద్.శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్ లో సమావేశమైన అసెంబ్లీ బిజినెస్ అడ్వైజరి కమిటీ (దీూజ).పాల్గొన్న సభ్యులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విప్ బీర్ల ఐలయ్య, సభ్యులు టి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డి, అక్బరుద్దీన్ ఒవైసీ, కూనంనేని సాంబశివరావు.పాల్గొన్న శాసనమండలి కార్యదర్శి వి. నరసింహా చార్యులు, శాసనసభ కార్యదర్శి ఆర్. తిరుపతి.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 30 డిసెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:176

## దివంగత నేత ఆర్.దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డిలకు సభ సంతాపం





**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 29 ;తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముందుగా సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డికి సభ సంతాపం ప్రకటించింది.మరోవైపు పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ మాజీ సర్పంచ్‌లు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు ముట్టడిస్తారనే సమాచారంతో ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. అలాగే అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. దాదాపు వెయ్యి మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.





రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరపు అచ్చంనాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ, వాణిజ్య, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ తదితరులు.





## అసెంబ్లీకి హాజరైన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనకు ఘన స్వాగతం



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ డిసెంబర్ 29 ఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి చేరుకున్నారు. హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసం నుంచి బయల్దేరిన ఆయన అసెంబ్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆయనకు ఘన స్వాగతం పలికారు..కేసీఆర్ అసెంబ్లీకి చేరుకోవడంతో మంత్రివర్గంలో అలజడి మొదలైనట్టు తెలిసింది. ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌ను సభలోనే గట్టిగా నిలదీయాలని కేసీఆర్ నిర్ణయించి, పార్టీ సభ్యులను సిద్ధంచేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఆత్మరక్షణలో పడినట్టు కనిపిస్తున్నది.దక్షిణ తెలంగాణకు జీవనాడి అయిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అవసరమైతే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ప్రధాన ప్రతిపక్షం డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అధికార పక్షం అప్రమత్తమైనట్టు తెలిసింది. కేసీఆర్‌తో సబ్జెక్టు మాట్లాడటం కష్టమని, ఆ స్థాయిని తాము అందుకోలేమనే ఆందోళనతో అధికారపక్షం ఉన్నట్టు తెలిసింది. సాగునీటిపై షార్ట్ డిస్కషన్‌ను అనుమతించి సాధ్యమైనంత వరకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణతోనే నెట్టుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలను ఎక్కువ రోజులు సాగదీయకుండా రెండు, మూడు రోజుల్లోనే ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. ఇదిలా ఉండగా, అసెంబ్లీ చరిత్రలో మొదటిసారిగా జ్యుడీషియరీ క్యాడర్ నుంచి వచ్చిన అధికారి (ఆర్ తిరుపతి) అసెంబ్లీ కార్యదర్శి దాలో శాసనసభను నడిపించబోవడం విశేషం. ఇప్పటి వరకు అసెంబ్లీ క్యాడర్ అధికారులే ఈ బాధ్యత నిర్వర్తించేవారు.

## భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తులని వాటి పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో సహచర మంత్రి మహ్మద్ అజారుద్దీన్, జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, స్మశానవాటికలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోరబండ, ఎర్రగడ్డ, షేక్‌పేట్ ప్రాంతాల్లో దశాబ్దాలుగా మైనార్టీలు స్మశాన వాటికలు లేక ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్యను వీలైనంత త్వరితగతిన రక్షణశాఖ, రెవెన్యూ, వక్ఫ్‌బోర్డ్ సమన్వయంతో అధిగమించాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట రెవెన్యూ భూమిని రక్షణశాఖకు బదలాయించి వారి నుంచి ప్రత్యామ్నాయంగా భూమి తీసుకోవాలని, అలాగే రెవెన్యూ భూమిని వక్ఫ్ బోర్డుకు అప్పగించాలని సూచించారు. పేదల సంక్షేమం, ప్రజా అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగించవలసిన ప్రభుత్వ భూములను కొద్దిమంది స్వార్థప్రయోజనాల కోసం కబ్జాపెట్టే ప్రయత్నాలు చేస్తుంటారని, ఇటువంటి వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఆక్రమణలను గుర్తించిన వెంటనే నోటీసులు జారీ చేసి అవసరమైతే ఖాళీ చేయించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని వివాదాల్లో ఉన్న భూముల పరిరక్షణకు న్యాయపరంగా గట్టిగా వ్యవహరించాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో TMREIS వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి బి. షఫీల్లాహ్, హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీక

### అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

వార్తా 4 లో



## దేశ సహకార రంగంలో మార్గదర్శి గా తెలంగాణ

వార్తా 4 లో



# చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీక

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



శాసన మండలి,శాసనసభ రెండు చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీకలని సభ్యుల ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, మంత్రులపై ఉంటుందని సభలు జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకంగా, వేగంగా మంత్రులకు, సభ్యులకు సమాచారం అందించాల్సి ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం శాసనసభ ప్రాంగణంలోని మొదటి సమావేశ మందిరంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రజాసామికంగా సభ జరపాలని ప్రభుత్వం సీరియస్ గా ఆలోచన చేస్తుందని, ప్రజలకు, సభ్యులకు జవాబుదారీగా ఉండాలన్న దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఉన్నందున అధికార యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశాలకు మంత్రులు చాలా సీరియస్ గా ప్రిపేర్ అయి వస్తున్నందున అధికారులు కూడా అందుకు అనుగుణంగా పూర్తి సమాచారంతో సభలు జరిగినన్ని రోజులు అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభలు అత్యంత పవిత్రమైనవి ఈ సభకు వచ్చే సభ్యులు గొప్ప ఆశయాలు, లక్ష్యాలతో సభకు వస్తున్నారన్న విషయాన్ని అధికార యంత్రాంగం గుర్తించాలని తెలిపారు. ప్రజలకు ఏదో మేలు చేయాలన్న తపనతో ప్రతి సభ్యుడు సభకు వస్తారు, ప్రజల సమస్యలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఏదో ఒక సమాధానం రాబట్టాలన్న ఆలోచనలతో సభ్యులు ఉంటారు కాబట్టి అధికారులు అన్ని ప్రశ్నలకు పారదర్శకంగా, పూర్తి సమాచారంతో సభకు హాజరై మంత్రులకు నేను వెంటనే సమాచారం ఇచ్చి సభ ద్వారా సంతృప్తికర సమాధానాలు వెళ్లేలా అధికారులు అవసరమైన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సభ జరిగే సమయంలో లైవ్ ప్రసారాల ద్వారా సభను రాష్ట్రంలోని ప్రజలే కాదు, దేశవ్యాప్తంగా ఉన్నవారు ఆసక్తిగా చూస్తారు బయట ప్రభుత్వం ఎంత విజయవంతంగా పరిపాలన అందిస్తుందో అదే తరహాలో సభలోను తన ప్రతిభను చూపాల్సిన అవసరం ఉంటుంది అందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఉభయ సభలకు సంబంధించిన సమాచారాన్ని అధికారికంగా ధ్రువపరుచుకోకుండా మీడియాలో ఇష్టారీతిన ప్రచురణ లేదా ప్రసారం చేస్తే అది చట్టసభల హక్కుల ఉల్లంఘన కిందికి వస్తుందని సమావేశాలకు సంబంధించి మీడియాలో వచ్చిన సమాచారంపై సమాచార శాఖ అధికారులు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం సంబంధిత అధికారులను ఆదేశించారు.చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచేలా సభలు నిర్వహిద్దాం: మంత్రి శ్రీధర్ బాబు చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచేలా ఉభయ సభలు నిర్వహించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అందుకు అధికారుల నుంచి సంపూర్ణ సహకారం ఉండాలని ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రతిరోజు ఉదయాన్నే మీడియాలో వచ్చిన వివిధ అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సభ్యులు ప్రశ్నలు లేవనెత్తితే మంత్రులు సమాధానం ఇచ్చేందుకు అధికారులు పూర్తి సమాచారంతో సభలో అందుబాటులో ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. జీరో అవర్లో సభ్యుల ప్రశ్నలకు అవసరమైన సమాధానాలు అధికారులు పూర్తి సమాచారంతో సిద్ధం చేయాలని, పెండింగ్ రిపోర్ట్స్, హామీలకు సంబంధించిన అంశాల పూర్తి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అసెంబ్లీ, కౌన్సిల్ కార్యదర్శులు ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ ఏవి ప్రాధాన్యం ఉన్న అంశాలు, ఏవి అప్రధాన్యమైన అంశాలు వివరిస్తారు అందుకు అనుగుణంగా అధికారులు వేణు వెంటనే స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కౌన్సిల్ సెక్రటరీ నరసింహ చార్యులు, అసెంబ్లీ సెక్రటరీ తిరుపతి సీనియర్ అధికారులు వికాస్ రాజ్, దాన కిషోర్, జయేష్ రంజన్, రఘునందన్ రావు, శ్రీధర్, నదీమ్ అహ్మద్, శైలజ రమా అయ్యర్, యోగితారానా, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# ఏపీలో కొత్త కూటమికి స్పేస్ ఉందా

విశాఖపట్టణం , డిసెంబర్ 29, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలు కీలకంగా ఉన్నాయి. వాటిలో సీనియర్ పార్టీగా తెలుగుదేశం పార్టీ కొనసాగుతుండగా, రెండో స్థానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఉంది. ఇక 2024 ఎన్నికల తర్వాత జనసేన పార్టీ కూడా అధికార కూటమిలో భాగంగా మూడవ ప్రాంతీయ శక్తిగా నిలిచింది. జాతీయ పార్టీలుగా కాంగ్రెస్, బీజేపీ ఉన్నప్పటికీ, వాటిలో బీజేపీ మాత్రమే కూటమి రాజకీయాలతో ప్రభావం చూపుతోంది. కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నా, పెద్దగా రాజకీయ ప్రభావం చూపించలేకపోతున్నాయి.ఈ పరిస్థితుల్లో ఏపీలో మరో కొత్త ప్రాంతీయ పార్టీకి అవకాశం ఉందా అనే ప్రశ్న మళ్లీ తెరపైకి వచ్చింది. కొత్త పార్టీలు ఏర్పడినా, వాటిని ఆదరించే రాజకీయ ఖాళీ నిజంగా ఉందా అనే చర్చ కూడా కొనసాగుతోంది. గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, ఏపీలో ఎక్కువగా రెండు పార్టీల మధ్యే పోటీ నడుస్తూ వచ్చింది.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీటీడీపీ మధ్య పోరు ఎన్నో ఏళ్లపాటు కొనసాగింది. రాష్ట్ర విభజన తర్వాత అదే పోరు టీడీపీ వర్సెస్ వైసీపీగా మారింది. జనసేన మూడవ పార్టీగా రంగప్రవేశం చేసినా, కావాల్సినంత రాజకీయ స్థలం లేదని భావించి కూటమిలో భాగమై అధికారంలో కొనసాగుతోందన్న అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త రాజకీయ ప్రయోగాలు ఎంతవరకు ఫలిస్తాయన్నది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.పార్టీ పెట్టడం సులువే అయినా, దానికి సరైన స్పేస్ ఉందా లేదా అన్నది ముఖ్యమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేపాయి. బీసీలు, మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, కాపులు కలిసి ఒక బలమైన రాజకీయ వేదిక ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యల తర్వాత రంగానాడు పేరుతో విశాఖపట్నంలో వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా నిర్వహించిన భారీ సభ మరింత చర్చకు కారణమైంది.ఈ సభకు రంగా కుమార్తె ఆశాకిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి స్పష్టంగా చెప్పకపోయినా, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రంగా ఆశయాల కోసం పోరాడతానని ప్రకటించారు. ఆమె తన ప్రసంగంలో టీడీపీ, జనసేన, వైసీపీపై విమర్శలు చేయడంతో, ఆమె భవిష్యత్ రాజకీయ అడుగులపై ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఆమె వైసీపీలో చేరుతారన్న వార్తలపై ఈ ప్రసంగం ఒక రకమైన సమాధానంగా మారింది.ఇదే సభకు నిర్వహణ బాధ్యతలు తీసుకున్న రాధా రంగా మిత్రమండలినేతలు, తాము ఏపీలో ఒక బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తామని ప్రకటించడంతో కొత్త చర్చకు దారి తెరచింది. రాజకీయ శక్తి అంటే పార్టీనేనా? రంగానాడు ఒక రాజకీయ వేదికగా మారుతుందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొత్త పార్టీ వస్తే అదే పేరుతో ఏర్పడుతుందా అనే చర్చ కూడా సాగుతోంది.ఈ సభలో పాల్గొన్న తెలంగాణకు చెందిన బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య కూడా బీసీలు, బడుగులు, కాపులు కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీంతో బహుజన వర్గాల కోసం ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పడుతుందా అన్న ఆసక్తి పెరిగింది. ఆశాకిరణ్ రాష్ట్ర పర్యటన పూర్తయ్యాక ఆమె ప్రసంగాలు, ఆలోచనలు చూసిన తర్వాతే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

**చీలిక కోసం ఆరాటం**

2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీవిజయం సాధించింది.. అయితే తెరపైకి కాపు రిజర్వేషన్ ఉద్యమం వచ్చింది. ఎన్నికల్లో భాగంగా కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చినందున అమలు చేయాల్సిందేనని కాపు రిజర్వేషన్ ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేశారు. అప్పట్లో ఉద్యమం పతాక స్థాయికి చేరింది. ఈ క్రమంలోనే తునిలో రైలు విధ్వంసం ఘటన చోటుచేసుకుంది. 2015లో ఈ ఘటన జరిగింది. అయితే అప్పట్లో ఈ ఘటన వెనుక వైసీపీ హస్తం ఉందని ఆరోపణలు వచ్చాయి. సాక్షాత్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. దీని వెనుక వైసిపి గుండాలు ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ఘటనతో కాపు సామాజిక వర్గంలో చేంజ్ కనిపించింది. అప్పటి తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు కాపులు.

కాపుల్లో టిడిపి ప్రభుత్వం పట్ల అసంతృప్తి మొదలు కావడానికి తుని విధ్వంస ఘటన ఒకటి కారణం.ఇప్పుడు రంగా సేన ద్వారా కాపులు రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. అదే విషయాన్ని వైసిపి అనుకూల మీడియా హైలైట్ చేస్తోంది. తద్వారా కాపు సామాజిక వర్గంలో చీలికను ఆశిస్తున్నట్టు కనిపిస్తోంది. విశాఖలో ఈరోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఎక్కువమంది వైసిపి సానుభూతిపరులే వెళ్తుండటం కొత్త చర్చకు దారితీస్తోంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగి కాపులను సమీకరించినట్లు ప్రచారం సాగుతోంది.

త్వరలో వంగవీటి ఆశా కిరణ్ సైతం వైసీపీలో చేరుతారని ఒక ప్రచారం ఉంది. కూటమిలో కాపులు దూకుడుగా ఉన్నారు . దానికి కళ్లెం వేయాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే కాపు సేన ద్వారా ప్రయత్నాలు చేస్తోందన్న టాక్ ఉంది. అప్పట్లో తుని రైలు విధ్వంసం మాదిరిగానే.. ఈ సభతో టిడిపి పట్ల కాపుల్లో వ్యతిరేకత ప్రారంభమవుతుందని ఆశిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# దేశ సహకార రంగంలో మార్గదర్శి గా తెలంగాణ

**.సహకార సంఘాల వల్లే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు ....**

**డిజిటల్ స్మార్ట్ దిశగా వ్యవసాయ రంగం....**

**2024 25 లో సహకార సంఘాల ద్వారా 7500 కోట్ల రుణాలు.....**

**దేశంలోనే తొలి సారిగా తెలంగాణ లో పీ. ఏ.సీ.ఎస్ ల కంప్యూటరీకర....**

**వాణిజ్య బ్యాంకులతో సహకార బ్యాంకులు పోటీ పడాలి....**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతు రాజ్యం....**

**.నాబార్డ్ కో ఆపరేటివ్ కాంక్లేవ్ లో మంత్రి తుమ్మల ...**

సహకార సంఘాల వల్లే వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని దేశ సహకార రంగంలో తెలంగాణ మార్గదర్శి గా నిలిచిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల పేర్కొన్నారు.సోమవారం నాడు అంతర్జాతీయ సహకార వారోత్సవాలు 2025 కార్యక్రమం సందర్భంగా నాబార్డ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో నిర్వహించిన కో ఆపరేటివ్ కాంక్లేవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ దేశ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకార రంగమే ప్రాణం పోసిందన్నారు.సహకార సంఘాల బలోపేతం కోసం తెలంగాణ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ సహకార సదస్సులో పాల్గొనడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.సహకారం అంటేనే గ్రామీణ అభివృద్ధి – “ఒకరి కోసం అందరూ, అందరి కోసం ఒకరు” అన్న భావనే మన బలమన్నారు. తెలంగాణ రాష్ట్రం సహకార ప్రోత్సాహంలో దేశంలోనే ముందంజలో ఉందన్నారు.సుస్థిర వ్యవసాయంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వ విజయాలు ప్రస్తావిస్తూ 25 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఆదాయ మద్దతు, పెట్టుబడి సహాయం, రైతు బీమా పథకాలు అందిస్తున్నామన్నారు.

రైతు నేస్తం ద్వారా నిపుణుల సలహాలు, సౌర సాగునీరు, యాంత్రీకరణకు ప్రోత్సాహం ఇస్తున్నాం. ప్రభుత్వ సహకారంతో 1.89 కోట్ల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తితో దేశంలో అతిపెద్ద వరి ఉత్పత్తిదారుగా తెలంగాణ నిలిచిందన్నారు.

కంది, వేరుశెనగ వంటి పంటల్లో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన సన్నబియ్యం పథకం – ఇది కేవలం పథకం కాదు, పేదల గౌరవానికి చిహ్నమన్నారు. ఉద్యానవన రంగంలో 42 లక్షల టన్నుల ఉత్పత్తి – మిర్చి, పసుపు, ఆయిల్ పామ్ సాగు పురోగతిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచామన్నారు.....ఆయిల్ ఫామ్ విస్తరణ తో దేశానికే మార్గదర్శి గా తెలంగాణ మారుతుందన్నారుపది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణతో లక్షలాది రైతుల కుటుంబాల్లో సంతోషం నింపేలా పామాయిల్ సాగు ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు.మక్క, పప్పులు, చిరుధాన్యాల సాగు చేసేలా రైతులకి అవగాహన కల్పించడం.

వాతావరణ మార్పులను ఎదుర్కొనే దిశగా వ్యవసాయరంగంలో ఆధునికతను పెంపొందించడం. తెలంగాణ విజన్ – 2047 లక్ష్యమన్నారు. రైతు ఆదాయం పెంచే, పర్యావరణాన్ని కాపాడే వ్యవసాయ వ్యవస్థే మా లక్ష్యం కొత్త సాంకేతికత, ఏఐ, ఐఓటీ ఆధారిత వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఆహార, పోషక స్వయం సమృద్ధి సాధించడమే మా దీర్ఘకాల దృష్టి అన్నారు.విజన్ డాక్యుమెంట్ – ప్రధాన అంశాలు వివరిస్తూ మొబైల్ సాయిల్ టెస్టింగ్ ద్వారా వాతావరణానికి తగ్గట్టు వ్యవసాయం

పునరుత్పాదక శక్తితో వ్యవసాయ యాంత్రీకర

2047 నాటికి 4,000 గ్రామాల్లో సేంద్రియ వ్యవసాయం 39.5 లక్షల ఎకరాలకు స్మార్ట్ మైక్రో ఇరిగేషన్ ఆహార ప్రాసెసింగ్, విలువ జోడింపు, పరిశోధన కేంద్రాలు

ఆయిల్ పామ్, పప్పుధాన్యాలు, ఉద్యానవన మెగా క్లస్టర్ల ఏర్పాటు 100 విత్తన హబ్ లు, సీడ్ రీసెర్చ్ పార్క్ లు ఏర్పాటు చేసి సీడ్ ఎగుమతులను పెంచడం కో ల్డ్ స్టోరేజీలు, ాజూ ఫీూల ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తామన్నారు.సహకార సంఘాల పాత్ర ప్రాధాన్యం వివరిస్తూ సహకార సంఘాలు రైతులకు రుణాలు మాత్రమే కాదు – విత్తనాలు, ఎరువులు, సేవలు కూడా అందిస్తున్నాయి.

2024-25 లో సహకార సంఘాల ద్వారా రైతులకు 7500 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు సహకార సంఘాలే వెన్నెము 311 ాజూం లను ఫీూ లుగా ఏర్పాటు చేయడం. దేశంలోనే మొదటగా ాజూం ను కంప్యూటరీకరించడం

సహకార బ్యాంకుల్లో డిజిటల్ సేవలు.

ఆధార్ ఆధారిత చెల్లింపులు, బీమా సదుపాయాలు జరుగుతున్నాయన్నారు.నాబార్డ్ పాత్ర గూర్చి మంత్రి తుమ్మల ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గత దశాబ్దంగా నాబార్డ్ సహకార రంగాన్ని బలోపేతం చేస్తోంది ాజూలను మల్టీ సర్వీస్ సెంటర్లుగా మార్చడంలో కీలక సహకారం అందిస్తుంది. గోదాములు, సౌర విద్యుత్, శిక్షణ, డిజిటలైజేషన్‌కు మద్దతు ఇస్తుంది.

సహకార సంఘాలతోనే గ్రామీణ సంపద సాధ్యమని తెలంగాణ మరోసారి దేశానికి చాటి చెబుతుందనీ మంత్రి తుమ్మల పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో రైతు రాజ్యం సాగుతుందని సహకార సంఘాలకు మరింత ప్రోత్సాహం తో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారుతుందన్నారు మంత్రి తుమ్మల. ఫెర్టిలేజర్ అమ్మకాలు విత్తన అమ్మకాలు , పెట్రోల్ బంక్ ల నిర్వహణ మొదలైన పరపతేతర వ్యాపారంలో అత్యధిక పురోగతి సాధిశీచిన మరియు రుణాల రికవరీలో 100 పురోగతి సాధించిన రాష్ట్రంలోని 11 ప్రాథమిక వ్యవసాయ సంఘాలకు చీూదీూ=ణ ద్వారా మంత్రి వర్యుల చేతుల మీదుగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కొండూరి రవీందర్ రావు నాబార్డ్ తెలంగాణ చీఫ్ జనరల్ మేనేజర్ ఉదయ్ కుమార్ ముంబై నాబార్డ్ సీజీఎం మణి కుమార్ ఆర్.బీ.ఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయనీ కుమార్డీసీసీబీ సీ ఇ ఓ లు మరియు నాబార్డ్ అధికారులు పాల్గొన్నారు




## ఆస్కింగ్ వర్సెస్ సేయింగ్....

అనంతపురం, డిసెంబర్ 29 జస్ట్ ఆస్కింగ్ పేరుతో సోషల్ మీడియాలో బీజేపీని వ్యతిరేకించే నటుడు ప్రకాష్ రాజ్ కు, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అయిన విష్ణువర్ధన్ రెడ్డికి మధ్య సోషల్ మీడియాలో వార్ జరుగుతోంది. విశాఖపట్నంలో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో మాట్లాడిన ప్రకాష్ రాజ్.. మావోయిస్టుల్ని ఎందుకు కాల్చి చంపుతున్నారని.. వారిని జన జీవన స్రవంతిలోకి వచ్చేలా చూడాలన్నారు. అదే సమయంలో ఆరెస్సెస్ లో మహిళలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వరని ప్రశ్నించారు. ఈ విమర్శలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. అయితే ఆయన స్పందనపైనా ప్రకాష్ రాజ్.. వెంటనే రియక్ట్ అయ్యారు కాలిందా అంటూ స్పందించారు. దీనికి విష్ణువర్ధన్ రెడ్డి ఘాటుగా రిప్లయ్ ఇచ్చారు. కాలిన వాసన ఎక్కడ వస్తుందో మీ మాటల ద్వారానే తెలిసిపోతోందని నిజం చెప్పులేసుకునేలోపు అబద్ధం ప్రపంచం అంతా చుట్టి వస్తుందన్నట్లుగా ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాలకు వెంటనే కౌంటర్ ఇవ్వకపోతే మీలాంటి వాళ్లు చేసే తప్పుడు ప్రచారాలు వేగంగా ప్రజల్లోకి వెళ్తాయన్నారుమావోయిస్టులు ఎంతో మంది అమాయకుల్ని చంపారు. అందులో ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. పోలీసులు ఉన్నారు. రాజకీయ నేతలు ఉన్నారు. ఏ కారణంతో చంపినా? అసలు అలా చంపే హక్కు ఉందని ఎప్పుడైనా ప్రశ్నించారా .. అడవిలో తమ పట్టు సడలిపోతుందని అడవి బిడ్డల్ని ఇన్‌ఫార్మర్ల పేరుతో ఇష్టారీతిన చంపినప్పుడు మాట్లాడారా.. అని ప్రశ్నించారు. మావోయిస్టులు లొంగిపోవడానికి అన్ని అవకాశాలు కల్పించారని.. లొంగిపోయిన వాళ్లు వేల మంది ఉన్నారని.. విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పండిపోయిన నేతలు కూడా ఆరెస్సెస్ ఎంత గొప్పదో చెబుతున్నారని ఇప్పుడు ఆరెస్సెస్ గురించి ఎందుకు వ్యతిరేకతంగా మాట్లాడతారని ప్రశ్నించారు. అన్నీ తెలిసినా ఎర్రపార్టీల నీడకు వెళ్లి చల్లగా నాలుగు అబద్దాలు చెప్పారని మేం స్పందించేసరికి నీకు కాలిందా అని రివర్స్ లో ప్రశ్నించారు. గతంలోనూ వీరి మధ్య వాదోపవాదాలు జరిగాయి.

## బాలారిష్టాలు దాటని పథకాలు

ఏలూరు, డిసెంబర్ 29 ఏపీలో ఎన్నికల వేళ రాజకీయ పార్టీలు ఇచ్చే హామీలు పాలనలో పెద్ద సవాలుగా మారతాయన్నది తెలిసిందే. అలాంటి హామీల్లో భాగంగా ప్రవేశపెట్టిన ముఖ్యమైన పథకమే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ హామీల్లో ఇది ఒకటి. ఈ పథకాన్ని ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమల్లోకి తీసుకువచ్చారు. ఇప్పటికే నాలుగు నెలలకుపైగా ఈ పథకం కొనసాగుతోంది. అయితే ప్రయోజనాలతో పాటు ఆర్థిక భారం కూడా ప్రభుత్వం ఎదుర్కొంటోంది.రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ పరిధిలో పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ మెట్రో ఎక్స్‌ప్రెస్ ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. దీంతో గ్రామాల నుంచి పట్టణాల వరకు మహిళలు ఎలాంటి టికెట్ ఖర్చు లేకుండా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. అయితే ఈ పథకం కొనసాగాలంటే ఏటా సుమారు రెండు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు చేయాల్సి వస్తోంది.ఇప్పటికే ప్రభుత్వం రెండు విడతలుగా నిధులు విడుదల చేసింది. మొదట నాలుగు వందల కోట్ల రూపాయలు మంజూరు చేయగా, తాజాగా మరో ఎనిమిది వందల కోట్ల రూపాయలను రిలీజ్ చేసింది. మొత్తం కలిపి ఇప్పటివరకు దాదాపు 1200 కోట్ల రూపాయలు ఈ పథకానికి కేటాయించారు. ఈ నిధులు రావడంతో ఆర్టీసీకి ఊరట లభించింది. ఉద్యోగుల జీతాలు, డీజిల్ ఖర్చులు, ఇతర నిర్వహణ వ్యయాలను భరించేందుకు ఈ డబ్బు ఉపయోగపడుతోంది.ఈ పథకం రీయింబర్స్‌మెంట్ విధానంలో అమలవుతోంది. మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ ఇస్తూ, వారి ప్రయాణ వివరాలను డేటాగా నమోదు చేస్తున్నారు. నెలకు ఎంత మంది మహిళలు ప్రయాణించారు, ఎంత ఖర్చు అయింది అనే వివరాలు ప్రభుత్వానికి చేరుతున్నాయి. సగటున నెలకు దాదాపు రెండు వందల కోట్ల రూపాయల మేర ఈ ఉచిత ప్రయాణాల ఖర్చు ఉంటుందని అంచనా. ఆ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి తిరిగి చెల్లిస్తోందిఅయితే అమలులోకి వచ్చాక ఈ పథకంపై మిశ్రమ స్పందన వినిపిస్తోంది. మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నప్పటికీ, సౌకర్యాల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చాలా చోట్ల బస్సులు ఆగడం లేదని, ఆగినా కొందరు కండక్టర్లు విసుగ్గా ప్రవర్తిస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి.

# అన్నమయ్య జిల్లా..గాయబ్...

కడప, డిసెంబర్ 29,ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ముఖచిత్రం మరోసారి మారనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాల పునర్విభజనపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలను విభజించిందన్న విమర్శల నేపథ్యంలో, ప్రజాభీష్టం, పాలనా సౌలభ్యం ప్రాతిపదికన సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టింది. అయితే, ఈ ప్రక్రియలో అత్యంత కీలకమైన, అనూహ్యమైన పరిణామం చోటుచేసుకుంది. అదే అన్నమయ్య జిల్లా రద్దు ప్రతిపాదన. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో ఈ మేరకు కీలక చర్చ జరిగింది. గత ప్రభుత్వం రాయచోటి కేంద్రంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య జిల్లా భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంలో పడింది. తాజా ప్రతిపాదనల ప్రకారం, అన్నమయ్య జిల్లాను మూడు ముక్కలు చేసి పొరుగు జిల్లాల్లో విలీనం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాజంపేటను వైఎస్ఆర్ కడప జిల్లాలో కలపాలని ప్రతిపాదన సిద్ధమైంది. అలాగే అన్నమయ్య జిల్లా కేంద్రంగా ఉన్న రాయచోటిని కొత్తగా ఏర్పాటు కాబోయే మదనపల్లె జిల్లాలో విలీనం చేయనున్నారు. రైల్వే కోడూరును తిరుపతి జిల్లా పరిధిలోకి మార్చనున్నారు. ఈ మూడు ప్రధాన నియోజకవర్గాలను వేరే జిల్లాలకు తరలిస్తే, భౌగోళికంగా అన్నమయ్య జిల్లా ఉనికిని కోల్పోతుంది. రాయచోటి కేంద్రంగా పాలన సాగించడంపై గతంలోనే అనేక అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. మదనపల్లె వంటి పెద్ద పట్టణాన్ని కాదని, రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంపై ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో రాజంపేట పార్లమెంటు కేంద్రంగా ఉన్నా కూడా దాన్ని కాదని రాయచోటిని జిల్లా కేంద్రం చేయడంపై ఆ ప్రాంతవాసులు భగ్గుమంటున్నారు. పునర్విభజన నేపథ్యంలో వాళ్లంతా ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం తాజా నిర్ణయం దిశగా వెళ్తున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో కొత్తగా మదనపల్లె, పోలవరం, మార్కాపురం జిల్లాలను ఏర్పాటు చేస్తామని కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలకు ఈ మూడు కలిపితే మొత్తం సంఖ్య 29కి చేరాలి. కానీ, తాజా సమీక్షలో అన్నమయ్య జిల్లా రద్దు ప్రతిపాదన తెరపైకి రావడంతో, మొత్తం జిల్లాల సంఖ్య 28కే పరిమితం కానుంది. అంటే ఒక జిల్లా రద్దయి (అన్నమయ్య), మూడు కొత్త జిల్లాలు (మదనపల్లె, పోలవరం, మార్కాపురం) ఏర్పడితే నికరంగా పెరిగేది రెండు జిల్లాలు మాత్రమే. ఈ గణాంకాలతోనే ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు సమాచారం.జిల్లాల పునర్విభజన కేవలం కొత్త జిల్లాల ఏర్పాటుకే పరిమితం కాలేదు. గత విభజనలో తలెత్తిన సరిహద్దు వివాదాలు, రెవెన్యూ డివిజన్ల సమస్యలను కూడా ఈసారి పరిష్కరించే ప్రయత్నం జరుగుతోంది. నెల్లూరు జిల్లాకు ఆనుకుని ఉన్న గూడూరును, గతంలో తిరుపతి జిల్లాలో కలిపారు. అయితే గూడూరు వాసులు నెల్లూరుతోనే తమకు ఎక్కువ అనుబంధం ఉందని, అక్కడికే మార్చాలని పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. స్థానిక నేతల విజ్ఞప్తి మేరకు గూడూరును తిరిగి నెల్లూరు జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసింది. కొత్తగా ఏర్పడబోయే మార్కాపురం జిల్లా సరిహద్దులపైనా స్పష్టత వస్తోంది. దొనకొండ, కురిచేడు మండలాలను మార్కాపురం జిల్లాలో కలపాలని, అదే సమయంలో పొదిలిని ప్రకాశం జిల్లాలోనే ఉంచాలని చర్చ జరిగింది. ఈ తాజా పరిణామాలను విశ్లేషిస్తే రెండు ప్రధాన అంశాలు కనిపిస్తున్నాయి. రాయచోటి కంటే మదనపల్లె అన్ని విధాలా అభివృద్ధి చెందిన ప్రాంతం. చిత్తూరు జిల్లాలో మదనపల్లెకు ప్రత్యేక స్థానం ఉంది. దానిని జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆ ప్రాంత అభివృద్ధికి బాటలు వేయొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, రాజంపేట వాసులకు కడప జిల్లా కేంద్రం దగ్గరగా ఉండటం, రైల్వే కోడూరుకు తిరుపతితో ఉన్న సామీప్యతను పరిగణనలోకి తీసుకున్నారు. గత ప్రభుత్వం హడావుడిగా చేసిన విభజన వల్ల ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని చల్లార్చడం, తద్వారా ఆయా ప్రాంతాల్లో రాజకీయంగా పట్టు సాధించడం కూటమి ప్రభుత్వ వ్యూహంగా కనిపిస్తోంది.మొత్తానికి, ఏపీ జిల్లాల పునర్విభజన ప్రక్రియ క్లైమాక్స్ కు చేరుకుంది. అన్నమయ్య జిల్లా రద్దు నిర్ణయం ఆ ప్రాంత వాసుల్లో ఎలాంటి స్పందన రేకెత్తిస్తుందో, విపక్షాలు దీనిపై ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి. కానీ, ఈ మార్పులు జరిగితే మాత్రం ఆంధ్రప్రదేశ్ మ్యాప్ లో మరోసారి భారీ మార్పులు చోటుచేసుకోవడం ఖాయం.

# మళ్లీ తెరపైకి లేడీ డాన్...

తిరుపతి, డిసెంబర్ 29, త ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దందాలను దర్జాగా సాగించింది. అక్రమాలను జోరుగా నిర్వహించింది. ప్రత్యేకంగా ఒక ముఠాను ఏర్పాటు చేసుకొని సామంత రాజ్యాన్ని కొనసాగించింది. ఇప్పుడు అధికారం లేదు, గత ప్రభుత్వం పెత్తనం లేదు. అయినప్పటికీ ఆమె ఆగడాలు ఆగడం లేదు. ఇదంతా కూడా మదనపల్లిలో ఓ లేడీ డాన్ సాగిస్తున్న వ్యవహారంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మదనపల్లి కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రూపొందిస్తుంది. అధికారులు దీనికి సంబంధించి ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. కార్యాలయాలకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ భవనాలను కూడా పరిశీలిస్తున్నారు. ఇదంతా జరుగుతుండగానే మదనపల్లిలో ఓ ప్రతీపశక్తి పుట్టుకొచ్చింది. ఆమె తన కార్యకలాపాలను వేగవంతం చేసింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆమె ఆ పార్టీ నాయకులతో రకరకాల వ్యవహారాలు కొనసాగించింది. అధికారం కోల్పోవడంతో వారిని పక్కన పెట్టింది. అంతేకాదు నాటు వైసీపీలో ఉన్న ఒక కీలక నాయకుడితో ఇప్పుడు ఆమె వ్యవహారాలు సాగిస్తోంది. ఒప్పందాలు కుదుర్చుకొని దందాలు మొదలు పెట్టింది.గతంలో తాను ఆక్రమించిన భూములను బాధిత రైతులు ఇప్పుడు వెనక్కి తీసుకుంటుంటే అడ్డుకుంటున్నది. ఒక ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని మదనపల్లి పట్టణంలో బెదిరింపులకు పాల్పడుతోంది. తమిళనాడు, ఇతర ప్రాంతాలలో నేరచరిత్ర ఉన్న వ్యక్తులను తనకు అనుచరులుగా మార్చుకొని బెదిరింపులకు పాల్పడుతుంది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఒక ఎస్ఐ పై ఈ లేడి డాన్ దాడి కూడా చేసింది. ఇప్పుడు అధికారంలో లేకపోయినప్పటికీ భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో మదనపల్లి ప్రజలు వణికి పోతున్నారు. ఇప్పటికే బాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి తమ బాధను చెప్పుకున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో కొంతమందికి సంబంధించిన భూములను ఆ లేడీ డాన్ ఆక్రమించింది. ఆమెకు అప్పట్లో కో కీలక నాయకుడు సహకరించారు. ఆ భూముల్లో కొన్నింటిని ఆ కీలక నాయకుడికి, మరొక ప్రజా ప్రతినిధి భార్యకు ఈ లేడీ డాన్ వాటా కింద రాసి ఇచ్చింది. మదనపల్లి టౌన్ లోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ లేడీ డాన్ మీద ఏకంగా 18 కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ కూడా పలు దశల్లో విచారణలో ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఈమె ఏకంగా 100 కోట్లకు పైగా వెలుగున్న భూములను ఆక్రమించినట్లు తెలుస్తోంది. అంతేకాదు ఆమె మీద 262/2023 కింద రౌండ్ కి కూడా నమోదు చేశారు.ఇప్పుడు మదనపల్లి కేంద్రంగా కూటమి ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆ లేడీ డాన్ రెచ్చిపోవడం మొదలుపెట్టింది. ఎందుకంటే జిల్లా కేంద్రం అవుతున్న నేపథ్యంలో ఇక్కడి భూములకు ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో ఆ లేడీ డాన్ మదనపల్లి పట్టణంలో అత్యంత ఖరీదైన భూములను ఫోర్జరీ పత్రాలు, అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్ లతో దక్కించుకుంది. అదే కాదు, వాటిని పులివెందుల సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎనీ వేర్ రిజిస్ట్రేషన్ చేయించుకుంది. అయితే ఆమె వ్యవహారం బయటపడిన నేపథ్యంలో బాధితులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిగిన నేపథ్యంలో అదంతా అక్రమం అని తేలింది. కోర్టు నాడు ఈ వ్యవహారంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. అదే కాదు ఆ లేడీ డాన్ మీద, భూములు రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్టర్ నాసిర్ మీద కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించింది.

# చైనా గోల్డ్ డామినెన్..

న్యూఢిల్లీ, డిసెంబర్ 29, (న్యూస్ పల్స్)బంగారం, వెండి.. ప్రస్తుతం ఖరీదైన లోహాలుగా మారాయి. రెండేళ్లుగా వీటి ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతున్నాయి. రాబోయే రోజుల్లో భవిష్యత్ ఈ రెండు లోహాలదే అని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో పెట్టుబడి పెటేందుకు ప్రపంచ దేశాలు పోటీ పడుతున్నాయి. ఇలాంటి తరుణంలో డ్రాగన్ కంట్రీ చైనాలో భారీగా బంగారం నిల్వలు బయటపడ్డాయి. ఈ కొత్త ఆవిష్కరణ ప్రపంచ ఖనిజ వనరుల మ్యాప్‌ను మార్చేలా ఉంది. అధిక గ్రేడ్ ఒర్‌తో కూడిన ఈ డిపాజిట్ గ్లోబల్ మార్కెట్‌పై చైనా పట్టుకు మరింత పెంచుతుంది.పింగ్‌జియాంగ్ కౌంటీలోని వాంగు గోల్డ్ ఫీల్డ్‌లో 40కి పైగా గోల్డ్ మైన్‌లు గుర్తించారు. 2 కిలోమీటర్ల లోతులో 300 టన్నులు బంగారం నిల్వలు గుర్తించారు. మొత్తం 1,000 టన్నులకు పైగా ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. టన్నుకు 138 గ్రాముల గోల్డ్ కాన్సంట్రేషన్ ? సాధారణ మైన్‌ల (10 గ్రా/టన్) కంటే 10 రెట్లు ఎక్కువ. కోర్ శాంపిల్స్‌లో కనిపించే గోల్డ్ ఈ డిపాజిట్ నాణ్యతను తెలియజేస్తోంది. 65 కి.మీ. డ్రిల్లింగ్‌తో 55 బోర్‌హోల్స్ పూర్తయ్యాయి. 2025 చివరిలో 55 టన్నులు అదనం చేసే లక్ష్యం.సౌత్ డీప్ మైన్ (900 టన్నులు) కంటే పెద్దది, కానీ గ్రేడ్ ఎక్కువగా ఉంది. చిన్న మొత్తం ఒర్ నుంచి ఎక్కువ గోల్డ్ సేకరణ సాధ్యం. హనాన్ మినరల్ రిసోర్సెస్ గ్రూప్ నిర్వహిస్తోంది. నేచర్ జియోసైన్స్ పరిశోధన ప్రకారం, క్వారట్జ్ రాళ్లలో భూకంప ఒత్తిడితో పైజోఎలక్ట్రిక్ చార్జ్‌లు ఏర్పడి, హాట్ ఫ్లూయిడ్స్ నుంచి గోల్డ్ వేగంగా డిపాజిట్ అవుతుంది. చైనా మధ్య భాగం టెక్టానిక్ యాక్టివిటీతో పోలిచే ప్రదేశంప్రపంచంలో 10% గోల్డ్ ప్రొడక్షన్ చైనా చేస్తోంది (2023లో 370 టన్నులు). ఈ డిపాజిట్‌తో రిజర్వులు, సప్లై చైన్‌లో ప్రభావం బలపడుతుంది. టెక్నాలజీలో (గోల్డెన్ లాయర్స్ లాంటివి) డిమాండ్ కూడా పెరుగుతోంది.

## మహిళలకు మొబిలిటీ కార్డు...

హైదరాబాద, డిసెంబర్ 29, తెలంగాణలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం మహాలక్ష్మి పథకాన్ని అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్న మహిళల కోసం? కామన్ మొబిలిటీ కార్డ్ జారీ చేయనుంది.ప్రస్తుతం ఆధార్ కార్డుతో ప్రయాణిస్తున్న సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ స్మార్ట్ కార్డుల విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని రూపకల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)తో ఒప్పందం చేసుకుందిఈ స్మార్ట్ కార్డు కేవలం బస్ పాస్ మాత్రమే కాదు, బహుళ ప్రయోజనకారిగా ఉపయోగపడనుంది. మహిళలు బస్సుల్లో ఈ కార్డును ట్యాప్ చేసి ఉచితంగా ప్రయాణించవచ్చు. అంతేకాకుండా ఇందులో డబ్బులు లోడ్ చేసుకుని మెట్రో రైలు, ఎంఎంటీఎస్ వంటి ఇతర రవాణా సేవలను కూడా వినియోగించుకోవచ్చు. దీనివల్ల ప్రయాణికులు ప్రతిసారీ ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.ఈ కార్డుల జారీతో ప్రభుత్వానికి ప్రయాణికుల డేటా కచ్చితంగా అందుబాటులోకి వస్తుంది. ఏయే మార్గాల్లో మహిళల రద్దీ ఎక్కువగా ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా బస్సు సర్వీసులను సర్దుబాటు చేసే అవకాశం కలుగుతుంది. దీనివల్ల ఆర్టీసీకి నష్టాలు తగ్గడమే కాకుండా, రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది. భవిష్యత్తులో రేషన్, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ పథకాలను కూడా ఇదే కార్డుకు అనుసంధానించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా మహిళలతో ప్రారంభించి, దశలవారీగా రాష్ట్ర ప్రజలందరికీ ఈ కార్డులను అందుబాటులోకి తీసుకురానున్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 8,500 కోట్లు చెల్లించింది. అయితే, ప్రయాణ సమయంలో ఆధార్ కార్డు చూపించడం వల్ల కండక్టర్లు, ప్రయాణికుల మధ్య తరచూ ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఆధార్‌పై ఫొటోలు స్పష్టంగా లేకపోవడం, నకిలీ కార్డుల వినియోగం వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చింది.

# రాష్ట్రంలో ఈ నెల 31వ తేదీ వరకు చలి తీవ్రత

హైదరాబాద్ డిసెంబర్ 28 రాష్ట్రం చలి గాలులతో గజగజ వణుకుతుంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ప్రజలు బయటకు రా వాలంటేనే జంకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలకు తోడు చలి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. ఉదయం 11 గంటలు అయినా చలి తీవ్రత తగ్గకపోవడం, మధ్యాహ్నం ఒక్కసారిగా ఎండవేడి వాతావరణం, సాయంత్రానికే మళ్లీ చలి ప్రారంభం కావడంతో చిన్నారులు, వృద్ధులు, మ హిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 31వ తేదీ వరకు ఈ చలి తీవ్రతం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు పెరిగి చలి తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. జనవరి నెల ప్రారంభంలో సాధారణ శీతాకాలం ఉన్నా, సంక్రాంతికి మళ్లీ చలి పెరిగి, చివరి వారం నుంచి తగ్గుముఖం పడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయి. దీంతో నాలుగైదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 3 నుండి 4 డిగ్రీలు తక్కువ నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో శనివారం ఉదయం వరకు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 7.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా, సంగారెడ్డి 7.6, ఆదిలాబాద్ 8.8, రంగారెడ్డి 9.2, సిద్దిపేట 9.4, కామారెడ్డి 9.5, నిర్మల్ 10 డిగ్రీల ఉష్ణోగత్రల నమోదయింది. దీంతో పాటు ఆదివారం తొమ్మిది జిల్లాలకు వాతావరణ కేంద్ర ఆరంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

# కమల్ నగర్ డంపింగ్ యార్డును పట్టించుకోండి

## ఎమ్మెల్యే కసిరెడ్డికి కవిత సూచన



కల్వకుర్తి అమన్ గల్ లోని డంపింగ్ యార్డును తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదివారం పరిశీలించారు. కవిత మాట్లాడుతూ ఆమన్ గల్ పట్టణంలోని గుర్రగుట్టం కమల్ నగర్ లో ఉన్నాం. ఇక్కడ జనావాసాల్లో పెద్ద డంపింగ్ యార్డ్ ను పెట్టారు. దీన్ని తీసేయాలని ఆరేళ్లుగా ప్రజలు ధర్నాలు చేస్తూ దరఖాస్తులు ఇస్తున్నారు. ఈ డంపింగ్ యార్డ్ కారణంగా ప్రజలు ఆరోగ్య పరంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇటీవలే ఒక బాలింత కూడా చనిపోయిందని చెబుతున్నారు. ఇక్కడి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఈ డంపింగ్ యార్డ్ సమస్యపై శ్రద్ధ పెట్టాలి. అధికారులకు అప్లికేషన్ ఇచ్చినప్పటికీ వాళ్లు కనీసం పట్టించుకోవటం లేదు. ఇక్కడికి 8 కిలోమీటర్ల దూరంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం కోటి 20 లక్షలు కూడా మంజూరు చేశారు. ఈ ప్రాంతంలో ప్రజలకు 1994 లో గుట్టలల్లో ఇళ్లులు ఇచ్చారు. అవి చాలా చిన్నగా ఉన్నాయి. ఇక్కడ కూడా వారిని పొమ్మన లేక పొగబెట్టినట్లు చేస్తున్నారు. ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ ను పిలిపించుకొని ఈ ప్రాంతాన్ని పరిశీలించాలి. చెత్తశాఖ మంత్రి మీ ముఖ్యమంత్రే కనుక ఆయనను డిమాండ్ లేక కమాండ్ చేసి ఈ సమస్య పరిష్కరించాలి. మా యాత్ర ఫిబ్రవరిలో పూర్తి అవుతుంది. అప్పటి వరకు ప్రభుత్వానికి సమయం ఇస్తాం. ఆ తర్వాత మేమే ఈ డంపింగ్ యార్డ్ ను క్లీన్ చేస్తాం. ఇక్కడ ప్లాస్టిక్ గుట్టలుగా పేరుకుపోయింది. పర్యావరణం మీద పట్టి లేకుండా రోజు చెత్తను కాల్చుతున్నారు. దీంతో విషవాయువులు ప్రబలి ప్రజలకు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ఇక్కడి ఎమ్మెల్యే చదవుకున్న వారు, విజ్ఞులు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తారని భావిస్తున్నామని అన్నారు.

# టూరిజం, రిపబ్లిక్ డే లక్ష్యాలపై దృష్టి

శ్రీనగర్, డిసెంబర్ 29, న్యూ ఇయర్ రాబతోంది. కొద్ది రోజులోల వసంత కాలం వస్తుంది. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్ మంచుతో అందాలు సంతరించుకుంది. ఈ తరుణంలో ఉగ్ర కదలికలు ఆందోళన కలిగిస్తున్నయి. సరిహద్దులో చొరబాటుల పెరుగుతున్నాయి. ప్రముఖ ఉగ్రవాదుల కదలికలతో హై అలర్ట్ నెలకొంది. టూరిజం సీజన్‌లో పహల్గాం లాంటి దాడులు జరపాలని ఉగ్రవాదులు కుట్రలు పన్నుతున్నారని ఇంటెలిజెన్స్ సమాచారం.అనంత్‌నాగ్ ప్రాంతంలో లతీఫ్ భట్ కదలికలను నిఘా వర్గాలు గుర్తించాయి. అతని దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదయ్యాయి. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్న లతీఫ్, కశ్మీర్ రెవల్యూషనరీ ఆర్మీలో కీలక నాయకుడు. అతనితోపాటు పాకిస్తాన్‌కు చెందిన హంజుల్లా కూడా సరిహద్దు దాటి భారీ కుట్రలు అమలు చేయడానికి చేరుకున్నాడని అనుమానం. ఈ ఇద్దరూ నెల రోజులుగా కశ్మీర్‌లో తిరుగుతూ తరచూ స్థావరాలు మారుస్తున్నారు. వారికి స్థానిక సహకారం ఉందా అని భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయి. లష్కర్ ఎతోయిబా అనుబంధ సంస్థలు ఈ కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నాయని నిఘా సమాచారం.ఎల్‌లోసీ దగ్గర 80 గ్రామాల్లో భద్రతా దళాలు తీవ్ర తనిఖీలు చేపట్టాయి. 40 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు చొరబడినట్లు సమాచారం చేరుకుని, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, జెకే పోలీసు బలగాలు కలిసి గాలిపు చేపట్టాయి. ఎన్‌గర్ ప్రాంతంలో కూడా ఇదే రీతి చర్యలు. శీతాకాల వాతావరణం చొరబాట్లకు అనుకూలంగా ఉండటంతో, పాక్ ఐఎస్‌ఐ మద్దతుతో మరిన్ని ఆక్రమణలు జరగవచ్చని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్ 72 టెర్రర్ లాంచ్ ప్యాడ్లను పునఃస్థాపించడం ఈ కార్యకలాపాలకు సంకేతం.టూరిస్టు సీజన్ ప్రారంభానికి ఉగ్రవాదుల కదలికలు పెద్ద సవాల్. పహల్గాం లాంటి ప్రసిద్ధ ప్రదేశాల్లో దాడులు రూపొందించాలని ఉగ్రవాదులు ప్రణాబద్ధులవుతున్నారు. రిపబ్లిక్ డే వేడుకలను కూడా టార్గెట్ చేసే అవకాశం గుర్తించారు నిఘా వర్గాలు. భద్రతా దళాలు టూరిస్టు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. ఈ చర్యలతో ప్రజలకు ఇబ్బంది జరిగినా, భద్రతను ప్రాధాన్యత ఇచ్చారు.ఈ కదలికలు ప్రాంతీయ స్థిరత్వాన్ని బెదిరిస్తున్నాయి. పాకిస్తాన్ మద్దతు, స్థానిక సహకారాలు గుర్తించి కట్టడి చర్యలు తీసుకోవాలి. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, సరిహద్దు రక్షణను మెరుగుపరచడం కీలకం.

# పాకిస్తాన్ లో ఆపరేషన్ ధురంధర టెన్షన్..

శ్రీనగర్, డిసెంబర్ 29, (న్యూస్ పల్స్) దురంధర్.. భారత్ సృష్టించిన దురంధర్‌లు పాకిస్తాన్‌లో అలజడి సృష్టిస్తున్నారు. అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. ఆందోళనలు రేకెత్తిస్తున్నారు. భయం పుట్టిస్తున్నారు. ఇది పాకిస్తాన్‌లో జరుగుతోంది. భారత్‌లో కూడా దురంధరుడి యాక్షన్స్ నడుస్తున్నాయి. దురంధర్ ఇటీవల వచ్చిన సినిమా. భారత దేశం విదేశీ గడ్డపై ఏరకంగా ఆపరేషన్లు నిర్వహిస్తుందో తెలుపుతూ వాస్తవానికి ఊహను జోడించి తీసిన సిరిమా. ఇప్పటి వరకు రూ900 కట్ల కొల్లగొట్టింది. ఈ సినిమాను ఆరు ముస్లిం దేశాలు నిషేధించాయి. నిషేధం ఉన్నా రూ.900 కోట్ల ఆదాయం సంపాదించింది. పాకిస్తాన్‌లో నిషేధం ఉన్నా.. 20 లక్షల మంది చట్టవిరుద్ధంగా డౌన్‌లోడ్ చేసి చూశారు. ఈ సినిమా దేశీయ హీరోయిజంను ప్రదర్శించడంతో పొరుగు దేశంలో ఆందోళనలు, భుజాలు తడుముకునే స్థితి నెలకొంది.నిషేధం ఉన్నా సినిమా ప్రజల మనసులో చేరి, పాకిస్తానీల్లో దేశ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తింది. చట్టవిరుద్ధ మార్గాల ద్వారా చూసినవారు సంఖ్య పెరగడంతో, భారత ఆపరేషన్ల శక్తిని గుర్తించారు. ఈ ఫెనామెనా సినిమా ప్రభావాన్ని రెట్టింపు చేసింది. వాస్తవ ఘటనలకు కల్పిత భాగాలు జోడించి తీర్చిన ఈ చిత్రం, పొరుగు దేశంలో మానసిక ఒత్తిడిని పెంచుతోంది.దశాబ్దాలుగా ఇండస్ట్రీని ఆధిపత్యం చేసిన ముగ్గురు ఖాన్ స్టార్లు ఇప్పుడు కంగారుపడుతున్నారు. ఈద్ రిలీజ్‌లకు పేరుగాంచిన ఒకరు 2026 సినిమాను పోస్ట్‌పోన్ చేశారు. మరొకరు ఏడాది బ్రేక్ ప్రకటించారు. మూడో ఖాన్ నాలుగేళ్ల ప్రాజెక్ట్‌తో రెండేళ్లు మౌనంగా ఉంటాడు. మాఫియా ప్రభావంతో దేశ రహస్యాలను దెబ్బతీసే చిత్రాలు తీశారని విమర్శించిన ఒక నటుడు, ప్రేక్షకుల జవాబుతో తిరిగి సరిదిద్దుకుంటున్నాడు.కశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్, ఊరి వంటి చిత్రాల స్ఫూర్తితో 'దురంధర్' వచ్చింది. ఆదిత్య ధావల్ దర్శకత్వంలో టాప్ హీరో హీరోయిజం చూపించిన ఈ సినిమా, రహస్య సంస్థల త్యాగాలను హైలైట్ చేసింది. సాధారణ దర్శకులు టాప్ లిస్ట్‌లో చేరడంతో, కథల ఎంపికలో మార్పు సంభవిస్తోంది. మత సంబంధిత మాఫియా ప్రభావం తగ్గే అవకాశం కనిపిస్తోంది.దశాబ్దాల మాఫియా ఆధిపత్యానికి ఈ జాతీయవాద చిత్రాలు అడ్డుకట్ట వేస్తున్నాయి. దుబాయ్, కరాచీ నుంచి వచ్చే ఒత్తిడులు తగ్గుతూ, కథలు పేట్రియటిక్ టోన్‌తో మారుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, బాలీవుడ్‌లో కొత్త యుగం ప్రారంభమవుతుంది. ప్రేక్షకుల మద్దతు ఈ మార్పును మరింత బలోపేతం చేస్తోంది.

# రాజాసింగ్ రీ ఎంట్రీ....?



హైదరాబాద, డిసెంబర్ 29, తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆశాజనకమైన ఫలితాలు సాధించినప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో పార్టీ పుంజుకోలేకపోవడం ఇప్పుడు కమలనాథులను కలవరపెడుతోంది. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్నా, వారిని నడిపించే నాయకత్వ లోపం, అంతర్గత కుమ్ములాటలు పార్టీని రోజురోజుకూ బలహీనపరుస్తున్నాయి. ఈ స్తబ్దతను బద్దలు కొట్టేందుకు ఇప్పుడు అధిష్టానం రంగంలోకి దిగింది. ముఖ్యంగా, ఫైర్ బ్రాండ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వంటి కీలక నేతలను తిరిగి పార్టీలో క్రియాశీలం చేయడం ద్వారా మళ్లీ పునర్జీవం పోసుకోవాలని భావిస్తోంది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న రాష్ట్రంలో ఎందుకింత నిర్లక్ష్యం? ప్రతిపక్షంగా ఎందుకు విఫలమవుతున్నారు? అంటూ మోదీ రాష్ట్ర నేతలకు గట్టిగానే క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయకుండా, కేవలం గాలి వాటం విజయాలపై ఆధారపడటం సరికాదని ఆయన హెచ్చరించారు. దీంతో ఢిల్లీ పెద్దల ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం ఆత్మశోధనలో పడింది. పార్టీ బలోపేతానికి ఉన్న ఏకైక మార్గం.. అలిగి దూరంగా ఉన్న పాతకాపులను, సిద్ధాంతపరంగా బలంగా ఉన్న నేతలను మళ్లీ దగ్గరకు చేర్చుకోవడమేనని డిసైడ్ అయ్యారు. తెలంగాణ బీజేపీ అంటే ఠక్కున గుర్తొచ్చే పేర్లలో రాజా సింగ్ ముందు వరుసలో ఉంటారు. కరుడుగట్టిన హిందూవాదిగా, గోషామహల్ టైగర్ గా ఆయనకున్న మాస్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఒంటిచేత్తో సీటు గెలిపించిన చరిత్ర ఆయనది. అయితే, గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వ పోకడ నచ్చక, తనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే ఆవేదనతో ఆయన పార్టీని తీవ్రంగా తప్పుబట్టారు. దీంతో ఆయన్ను పార్టీ సస్పెండ్ చేసింది. ఆయన మరే ఇతర పార్టీలో చేరకుండా అలాగే సొంతంగా పోరాడుతున్నారు. రాజా సింగ్ లాంటి నేత పార్టీకి దూరమవ్వడం అంటే.. పార్టీ తన కోర్ ఓటు బ్యాంకు అయిన హిందుత్వ ఓటు బ్యాంకు దూరం చేసుకోవడమేనని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే యువత, క్షేత్రస్థాయిలో ఉండే హిందూ కార్యకర్తలు రాజా సింగ్ వైఖరికి మద్దతుగా నిలుస్తున్నారు. ఆయనను పక్కన పెట్టి పార్టీని నడపడం ఆత్మహత్యాసదృశ్యమని అనేకసార్లు రుజువైంది. రాజా సింగ్ లేని సభలు వెలవెలబోతుంటే, ఆయన అడుగుపెడితే వచ్చే ఊపు వేరుగా ఉంటుంది. ఈ విషయాన్ని ఇన్నాళ్లకు రాష్ట్ర నాయకత్వం గుర్తించినట్లుంది. రాజా సింగ్ ను తిరిగి పార్టీలో క్రియాశీలం చేసేందుకు, ఆయన అలక పాన్పు దింపేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని, నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని రాజా సింగ్ గతంలో బాహాటంగానే విమర్శలు చేశారు. ఆయన లేవనెత్తిన అంశాల్లో వాస్తవం ఉందని గ్రహించిన అధిష్టానం, ఆయన్ను బుజ్జగించి మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని రాష్ట్ర శాఖను ఆదేశించింది. రాజా సింగ్ రీ-ఎంట్రీ కేవలం ఒక వ్యక్తి రాక మాత్రమే కాదు.. అది పార్టీలో ఒక నూతన ఉత్తేజానికి నాంది అని కేడర్ భావిస్తోంది. హైదరాబాద్ లోనే కాకుండా, తెలంగాణ వ్యాప్తంగా ఆయన పర్యటిస్తే యువతలో మళ్లీ పార్టీ పట్ల ఆకర్షణ పెరుగుతుందన్నది రాజకీయ పండితుల విశ్లేషణ. నిజానికి రాష్ట్ర నాయకత్వంలో కొందరికి రాజా సింగ్ రాక ఇష్టం లేకపోయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన అవసరం ఎంతైనా ఉందని ఒప్పుకోక తప్పని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నా, బీఆర్ఎస్ ను దీటుగా ఎదుర్కోవాలన్నా రాజా సింగ్ వంటి గట్టి గొంతుక పార్టీకి అత్యవసరం. అందుకే, విభేదాలను పక్కనబెట్టి ఆయన్ను సాదరంగా ఆహ్వానించేందుకు రంగం సిద్ధమైంది. మొత్తానికి, మోదీ వార్నింగ్ తో తెలంగాణ బీజేపీలో మార్పు మొదలైంది. రాజా సింగ్ ను తిరిగి చేర్చుకోవడం ద్వారా పార్టీ తన తప్పులను సరిదిద్దుకుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఇది కేవలం ఎన్నికల స్టంట్ లా కాకుండా, నిజమైన కార్యకర్తలకు, సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నేతలకు పట్టం కట్టేలా ఉండాలి. రాజా సింగ్ రాకతోనైనా తెలంగాణ బీజేపీలో నిద్రాణంగా ఉన్న కేడర్ మేల్కొంటుందా? పార్టీ మళ్లీ రేసులోకి వస్తుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది. కానీ ఒక్కటి మాత్రం నిజం.. రాజా సింగ్ లేని తెలంగాణ బీజేపీ ఉప్పు లేని పప్పు లాంటిదే!

# కొత్త ఏడాదిలో సేమ్ జోష్...

హైదరాబాద్, డిసెంబర్ 29, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. రెండో ఏడాది పాలనపై ప్రజలు అనేక అంచనాలు పెట్టుకున్నారు. ఆమేరకు పాలన అందించలేకపోయినా.. పార్టీకి ఈ ఏడాది కూడా బాగా కలిసి వచ్చింది. 2025లో ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకం ప్రారంభించారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించింది. దీంతో పార్టీపై ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదు అన్న భావన హస్తం నేతల్లో నెలకొంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం 2025 ప్రారంభంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించింది. మొదట స్థలం ఉండి ఇల్లు లేనివారిని ఎంపిక చేశారు. నియోజకవర్గానికి 3500 చొప్పున 119 నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇక ఈ ఏడాది ఉగాది నుంచి రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. దీంతో లబ్ధిదారుల్లో సంతోషం కనిపిస్తోంది. ఇదే ఏడాది కొత్త రేషన్‌కార్డుల జారీ మొదలు పెట్టారు. 2024లో దరఖాస్తులు స్వీకరించినా.. జారీ మాత్రం ఈ ఏడాది మొదలైంది. అర్హులందరికీ కార్డులు జారీ అయ్యాయి. దీంతో రేవంత్ సర్కార్‌పై సానుకూలత నెలకొంది. అయితే సన్నవడ్ల బోనస్ యాసంగిలో ఇవ్వలేదు. ఇక మహిళలకు రూ.2,500 నగదు, పింఛన్ల పెంపు హామీ నెరవేరలేదు. ఈ ఏడాది ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు చేశారు. మహిళా సంఘాలకు క్యాంటీన్లు, బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు ఇచ్చారు. మహిళల ఆర్థిక శక్తి పెంపే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దీంతో మహిళా సంఘాల్లో రూ.2,500 ఆర్థికసాయం అందలేదన్న ఆలోచన కలుగడం లేదు. ఇక ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతోంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ పథకాలు అమలవుతున్నాయి. 2025లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నిర్వహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణంతో ఉప ఎన్నికలు వచ్చాయి. బీఆర్ఎస్ స్థానం అయిన జూబ్లీహిల్స్‌లో హస్తం పార్టీ విజయం సాధించింది. ఈ ఎన్నికలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సమష్టిగా పనిచేసి విజయం సాధించారు. ఇక డిసెంబర్‌లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లోనూ హస్తం పార్టీ సత్తా చాటింది. కాంగ్రెస్ మద్దతుదారులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోంది. స్థానిక సంస్థల్లో బీజీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్‌కు పంపగా ఆయన ఆమోదం తెలుపలేదు. దీంతో చట్టరూపం దాల్చలేదు. అయినా రేవంత్ సర్కార్ జీవో ద్వారా రిజర్వేషన్ల అమలుపై జీవో ఇచ్చింది. అయితే దీనిని కోర్టులు కొట్టేశాయి. దీంతో రేవంత్ సర్కార్ ప్రయత్నించింది అన్న భావన బీసీల్లో నెలకొంది. దీంతో పంచాయతీ ఎన్నికలోల సానుకూల ఫలితాలు వచ్చాయి. ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్‌ను ఆదేశించింది. దీంతో గడ్డం ప్రసాద్‌కుమార్ విచారణ పూర్తి చేశారు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల వివరణ తీసుకున్నారు.

కడియం శ్రీహరి, దానం నాగేందర్ మినహా 8 మంది వివరణ ఇచ్చారు. ఇందులో ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ బీఆర్ఎస్ ఫిర్యాదులను కొట్టేశారు. మరో ముగ్గురి విషయంలో త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు. మొత్తంగా 2025 హస్తం పార్టీకి కలిసి వచ్చిందనే చెప్పాలి. ఎన్నికల్లో విజయాలు. పథకాల అమలులో జాప్యం జరిగినా వ్యతిరేకత లేకపోవడం, పాలన సాఫీగా సాగిపోవడంతో రేవంత్‌రెడ్డి ఊపిరి పీల్చుకున్నారు.

# చెట్టు కోసం అలైన్ మెంట్ మార్పు...

హైదరాబాద్, డిసెంబర్ 29, వినాశనం లేకుండా వికాసం సాధ్యం కాదు అంటారు. ఇప్పటివరకు జరిగిన వికాసం మొత్తం వినాశనం తర్వాతే చోటుచేసుకుంది. ఇప్పటికైతే ప్రకృతి తన వినాశనాన్ని తట్టుకుంది కానీ.. ఇకపై తట్టుకునే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రకృతిలో అనేక రకాల మార్పులు చోటుచేసుకుంటుంది. కాలం కాని కాలంలో వర్షాలు కురుస్తున్నాయి. ఎండల గురించి, శీతల గాలుల గురించి ఇక ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. దాని పర్యవసనాలు మనిషి జీవితం మీద తీవ్రమైన ప్రభావం చూపిస్తున్నాయి. వినాశనం లేకుండా వికాసం వైపు అడుగులు వేయాలంటే సాధ్యమయ్యే పని కాదు. అయితే దీనిని సాధ్యం చేసి చూపించారు. అది కూడా తెలంగాణ రాష్ట్రంలో..తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరానికి దగ్గరలో ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు ను ఆనుకుని బీజాపూర్ రహదారి నిర్మిస్తున్నారు. 2018లో ఈ రోడ్డు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. అయితే ఎన్ని రోజులపాటు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఈ కేసు పెండింగ్లో ఉంది. దీంతో ఇన్ని సంవత్సరాలపాటు ఈ రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు పరిష్కారం కావడంతో రోడ్డు నిర్మాణ పనులకు మోక్షం లభించింది. 18 నెలల కాలంలోనే ఈ పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు నుంచి మొయినాబాద్, చేవెళ్ల మీదుగా మన్నెగూడ వరకు బీజాపూర్ రోడ్డు విస్తరణ చేస్తున్నారు. దాదాపు 46 కిలోమీటర్ల మేర ఉన్న ఈ రహదారిని 60 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసలలో నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి కేంద్రం ఏకంగా 956 కోట్ల నిధులను మంజూరు చేసింది. బైపాస్ రోడ్డు ను చేవెళ్ల, మొయినాబాద్ ప్రాంతాలలో నిర్మిస్తున్నారు. ఎనిమిది నెలల క్రితం బైపాస్ రోడ్డు పనులు పూర్తయ్యాయి. ఇప్పటివరకు 50 శాతం పనులను పూర్తి చేశారు. గత నెల 3న చేవెళ్ల మండలంలో మీర్జాగూడ ప్రాంతంలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొట్టుకున్నాయి. ఈ ప్రమాదంలో 19 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వం అప్రమత్తమైంది.. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. దాదాపు ఈ రోడ్డు నిర్మాణంలో 15 అండర్ పాస్ లను నిర్మిస్తున్నారు. ఈ రోడ్డు హైదరాబాద్ నుంచి కర్ణాటక రాష్ట్రాన్ని కలుపుతూ ఉంటుంది. వాహన రద్దీకి అనుగుణంగా ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. ఇది గతంలో అంతరాష్ట్ర రహదారిగా ఉంది. 2018లో కేంద్రం దీన్ని జాతీయ రహదారిగా గుర్తించింది. దీనికి ఎన్ హెచ్ 163 అని పేరు పెట్టింది. ఈ రోడ్డుకు ఇరువైపులా మర్రి చెట్లు ఉన్నాయి.

రోడ్డు నిర్మాణంలో మర్రి చెట్లను తొలగించకూడదని ఓ సంస్థ చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించింది. దీంతో పనులు ఎక్కడికి అక్కడ ఆగిపోయాయి. ఈ క్రమంలోనే మర్రి చెట్లను తొలగించకుండా అలైన్మెంట్లో మార్పులు చేశారు. దీంతో మరి చెట్లు అలాగే ఉన్నాయి. రోడ్డు నిర్మాణంలో ఆ లైన్ మెంట్ మార్పు వల్ల చెట్లు బతికి బట్ట కట్టాయి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో తెరపైకి సంధ్య శ్రీధర్ రావు.

హైదరాబాద్, డిసెంబర్ 29, భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కీలకమైన వ్యక్తుల ఫోన్ లు ట్యాప్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో నాడు ఇంటెలిజెన్స్ భాగంలో కీలకంగా పనిచేసిన ప్రభాకర్ రావు, భుజంగరావు, రాధా కిషన్ రావు, తిరుపతన్న ను అనేక దఫాలుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. వీరు మాత్రమే కాకుండా ఓ మీడియా సంస్థను నిర్వహిస్తున్న శ్రవణ్ రావు అనే వ్యక్తిని కూడా విచారించింది. ప్రభాకర్ రావు ను ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం గదిలో అధికారులు విచారించారు. మిగతా వారిని కూడా విచారించడానికి అదే విధానాన్ని కొనసాగించారు. చార్జిషీట్, సుప్రీంకోర్టుకు అందించే నివేదికలో ఏమాత్రం తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంది ప్రత్యేక దర్యాప్తు బృందం. నిందితుల కన్ ఫెషన్ రిపోర్ట్ లో పలు అంశాలను పేర్కొనగా? వాటి ఆధారంగా తమ అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. అంతేకాదు రిమాండ్ రిపోర్టులు, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ లో అంశాలతో సిట్ అధికారులు దాదాపుగా డ్రాఫ్టింగ్ పూర్తి చేశారు. సిట్ విచారిస్తున్న సమయంలో ప్రభాకర్ రావుకు సంబంధించిన మన వ్యవహారం కూడా వెలుగు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రభాకర్ రావు తనను ఇబ్బంది పెట్టారని సంధ్యా కన్వెన్షన్ ఎండి శ్రీధర్ రావు ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులకు ఫిర్యాదు చేశాడు. తనను బెదిరింపులకు గురిచేసి భారత రాష్ట్ర సమితికి 12 కోట్లు ఎలక్టోరల్ బాండ్లు రాయించాడని శ్రీధర్ రావు ఆరోపించారు. అంతేకాదు, ఓ భూ వివాదంలో ప్రభాకర్ వియ్యంకుడు రవీందర్రావు కొంత డబ్బు కూడా వచ్చిందని శ్రీధర్ రావు సిట్ కు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశాడు. దీంతో రవీంద్రరావు సిట్ దర్యాప్తు చేసింది. మరోవైపు ప్రభాకర్ రావు పెద్ద కుమారుడు నిశాంత్ ను ఇప్పటికే సిట్ అధికారులు అనేక దఫాలుగా విచారించారు. నిశాంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అక్కడికి వచ్చిన పెట్టుబడులు, ఇతర వ్యవహారాల గురించి పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. ప్రభాకర్ రావు, నిశాంత్ బ్యాంకు ఖాతాలను సిట్ అధికారులు లోతుగా పరిశీలించారు. సిట్ దర్యాప్తు పూర్తయిన తర్వాత తదుపరి వ్యవహారాన్ని కొనసాగించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాకర్ రావు విచారణ ముగియడంతో సిట్ చీఫ్ సజ్జనార్, ఇంటలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, సిద్దిపేట సిపి ఎస్ఎం విజయ్ కుమార్ సహా సిట్ సభ్యులు భేటీ అయ్యారు. బంజారాహిల్స్ ప్రాంతంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో ఈ కీలక సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ రావు ను విచారించిన తర్వాత కేసు విషయంలో కీలకమైన నివేదిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు సుప్రీంకోర్టులో దాఖలు చేసే స్టేటస్ రిపోర్ట్ కూడా పూర్తి చేస్తున్నట్టు సమాచారం. ఒకవేళ కెసిఆర్ ను విచారణకు పిలిస్తే ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయని అంశాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది.

# గ్రేటర్ లో కాంగ్రెస్ దూకుడు




హైదరాబాద్, డిసెంబర్ 29, గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో?మహానగర విస్తీర్ణం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్. డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది. విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి చర్చకు దారితీశారు బల్దియా బాస్. ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితే విషయంలో రేవంత్ దూకుడు నిర్ణయాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు. ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట. అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట. జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం.. 32.98 లక్షల మందికి ఇళ్లు రద్దు.

ఖమ్మం, డిసెంబర్ 29, తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల' పథకాన్ని వేగవంతం చేసింది. రాబోయే రెండేళ్లలో 9 లక్షల ఇళ్లను అర్హులైన ఎల్-1 జాబితాలోని లబ్ధిదారులకు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రాధాన్యత ఇస్తూ, మిగిలిన వారికి తర్వాతి దశల్లో అవకాశం కల్పించనుంది. అయితే ఎల్-3 జాబితాలోని దాదాపు 32.98 లక్షల ఇండ్లను రద్దు చేసేందుకు యోచిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం కార్యాచరణ వేగవంతమైంది. రాబోయే రెండేళ్లలో అర్హులైన లబ్ధిదారులకు పెద్ద ఎత్తున ఇళ్లను మంజూరు చేసేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఏడాదికి 4.50 లక్షల ఇళ్ల చొప్పున.. రెండు సంవత్సరాల్లో మొత్తం 9 లక్షల ఇళ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రాధాన్యతను కేవలం ఎల్-1 జాబితాలో ఉన్న లబ్ధిదారులకే పరిమితం చేయాలని నిర్ణయించడం గమనార్హం. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 77,68,134 దరఖాస్తులు వచ్చాయి. ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వం వీటిని నిశితంగా పరిశీలించి మూడు వర్గాలుగా (ఎల్-1, ఎల్-2, ఎల్-3) విభజించింది. సొంత స్థలం ఉండి, నివసించడానికి ఇల్లు లేని అత్యంత నిరుపేదలను ఎల్-1 జాబితాలో చేర్చారు. ఈ విభాగంలో 23,20,490 మంది దరఖాస్తుదారులు ఉండగా.. ప్రస్తుత, రాబోయే రెండేళ్ల కేటాయింపులు కలిపి మొత్తం 13.50 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. మిగిలిన 9.70 లక్షల మంది దరఖాస్తుదారులకు తర్వాతి దశల్లో అవకాశం కల్పించనున్నారు. మరోవైపు.. ఇటు స్థలం, అటు ఇల్లు రెండూ లేని నిరుపేదలను ఎల్-2 జాబితాలో చేర్చారు. వీరి సంఖ్య సుమారు 21.49 లక్షలుగా ఉంది. వీరికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల నిర్మాణ సాయం అందించడంపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్థలాల లభ్యతను బట్టి బ్లాక్‌ల వారీగా ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే యోచనలో కూడా అధికారులు ఉన్నారు. ఇక ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని ఎల్-3 జాబితాలో చేర్చి వారిని అనర్హులుగా గుర్తించినట్లు సమాచారం. ఈ జాబితాలో సుమారు 32.98 లక్షల మంది ఉన్నారు. వీరికి ఇళ్ల కేటాయింపు రద్దు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3,69,014 మందికి ఇళ్లు మంజూరు చేయగా.. అందులో 2.45 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి సమాన ప్రాతిపదికన ఇళ్లను కేటాయించాలని చూస్తోంది. కేవలం పాత దరఖాస్తులే కాకుండా, కొత్తగా వచ్చిన 1.66 లక్షల అర్జీలను కూడా పరిశీలిస్తోంది. పారదర్శకమైన ఎంపిక ద్వారా నిజమైన పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రెండేళ్ల కార్యాచరణను రూపొందించింది.

# ఫస్ట్ నుంచి నూమాయిష్...

హైదరాబాద్, డిసెంబర్ 29, బాగ్యనగర సంస్కృతికి నిదర్శనమైన నాంపల్లి నుమాయిష్ 85వ ఎడిషన్ జనవరి 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 15 వరకు మొత్తం 46 రోజుల పాటు కొనసాగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. దేశవిదేశాలకు చెందిన సుమారు 2,000 స్టాళ్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ప్రవేశ రుసుము రూ.50 కాగా.. ఐదేళ్ల లోపు పిల్లలకు ఉచితం. సందర్శకుల కోసం ఉచిత పార్కింగ్, మెట్రో రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. అగ్నిప్రమాదాల నివారణకు 82 ఫైర్ పాయింట్లు, ప్రత్యేక నిఘా టవర్లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సంస్కృతిలో విడదీయలేని భాగమైన ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (నుమాయిష్) మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రదర్శన గురించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం కీలక వివరాలను వెల్లడించారు. సుమారు 85 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రదర్శన.. హైదరాబాద్ వాసులకు కేవలం షాపింగ్ వేదిక మాత్రమే కాదు.. ఒక భావోద్వేగంతో కూడిన వేడుక అని ఆయన పేర్కొన్నారు. 85వ నుమాయిష్ జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు మొత్తం 46 రోజుల పాటు వైభవంగా సాగనుంది. జనవరి 1న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రదర్శనను అధికారికంగా ప్రారంభిస్తారు. సాధారణ రోజుల్లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఉంటుంది. శని, ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది.ప్రవేశ రుసుము ఒక్కొక్కరికి 50 రూపాయలుగా నిర్ణయించారు. అయితే.. 5 ఏళ్లలోపు పిల్లలకు ప్రవేశం పూర్తిగా ఉచితం. ఈసారి నుమాయిష్‌లో గతంలో కంటే ఎక్కువ స్టాళ్లు, వైవిధ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండనున్నాయి. దేశ విదేశాలకు చెందిన ఉత్పత్తులతో మొత్తం 2,000 కంటే ఎక్కువ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1,050 మంది తయారీదారులు, కళాకారులు తమ నైపుణ్యాన్ని ఇక్కడ ప్రదర్శించనున్నారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి స్టాళ్ల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. రిజర్వ్ బ్యాంక్, అటవీ శాఖ, పర్యాటక శాఖ వంటి ప్రభుత్వ విభాగాలు కూడా తమ సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాయి. సందర్శకుల కోసం 20కి పైగా ఫుడ్ కోర్టులు అందుబాటులో ఉంటాయి. ఇక్కడ హైదరాబాద్ ప్రత్యేక రుచులతో పాటు వివిధ ప్రాంతాల వంటకాలను ఆస్వాదించవచ్చు.సుమారు 25 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 82 ఫైర్ పాయింట్లు ఏర్పాటు చేశారు. లక్షన్నర లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు నీటి సంపులను సిద్ధం చేశారు. ప్రతి రెండు పాయింట్లకు ఒక అగ్నిమాపక సిబ్బంది పహారా కాస్తారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేక వాచింగ్ టవర్లు, సీసీటీవీ కెమెరాలను అమర్చారు. 330 మంది వలంటీర్లు సందర్శకులకు సహకరించనున్నారునాంపల్లి, గాంధీ భవన్ మెట్రో స్టేషన్ల నుంచి రాత్రి 12 గంటల వరకు మెట్రో రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. సందర్శకుల కోసం ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించారు.నుమాయిష్ కేవలం వ్యాపార కేంద్రం మాత్రమే కాదు.. ఒక విద్యా నిధి కూడా. ఈ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో ఎగ్జిబిషన్ సొసైటీ సుమారు 19 విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. ఇందులో దాదాపు 30 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ ప్రదర్శన కీలక పాత్ర పోషిస్తోంది. షాపింగ్, వినోదం , సామాజిక సేవల కలయికగా సాగే నాంపల్లి ఎగ్జిబిషన్, ఈ ఏడాది కూడా హైదరాబాద్ వాసులకు సరికొత్త అనుభూతిని అందించబోతోంది.

# సింగిల్ డిజిట్ కు టెంపరేచర్

హైదరాబాద్, డిసెంబర్ 29, తెలంగాణ రాష్ట్రాన్ని తీవ్రమైన చలి వణికిస్తోంది. గత కొన్ని రోజులుగా ఉత్తర, దక్షిణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు నమోదైన గణాంకాలను పరిశీలిస్తే.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యు)లో అత్యల్పంగా 7.1 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, మెదక్, నిర్మల్ వంటి జిల్లాల్లో కూడా ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపే ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. రాబోయే సోమ, మంగళవారాల్లో చలి ఇంకా పెరిగే అవకాశం ఉందని.. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ 14 జిల్లాలకు 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది.ఈ తీవ్రమైన చలి గాలుల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చలి ప్రభావం వల్ల కేవలం జలుబు, దగ్గు మాత్రమే కాకుండా.. రక్తపోటు పెరగడం, కీళ్ల నొప్పులు, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు ఈ సమయంలో బయట తిరగకపోవడమే మంచిదని చెబుతున్నారు. చలి నుంచి రక్షణ పొందడానికి ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మఫ్లర్లు, సాక్సులు తప్పనిసరిగా ధరించాలని.. పడక గదిలో వెచ్చదనం ఉండేలా చూసుకోవాలన్నారు.ఎప్పుడూ వేడిగా ఉండే తాజా ఆహారాన్ని తీసుకోవాలని.. ఇది శరీరాన్ని లోపలి నుంచి వెచ్చగా ఉంచుతుందని చెబుతున్నారు. చలికాలంలో దాహం తక్కువగా వేస్తుంది, కానీ డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉండటానికి గోరువెచ్చని నీటిని తగినంతగా తాగుతూ ఉండాలని... అల్లం టీ, కషాయం లేదా సూప్‌లు తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంటున్నారు. చలి వల్ల చర్మం పొడిబారి పగుళ్లు వచ్చే అవకాశం ఉంటుంది, కాబట్టి మాయిశ్చరైజర్లు లేదా కొబ్బరి నూనెను రాసుకోవాలని సూచిస్తున్నారు. రాత్రి వేళల్లో, తెల్లవారుజామున చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. ఆ సమయంలో ప్రయాణాలను వీలైనంత వరకు వాయిదా వేసుకోవాలని. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే తల, చెవులను కప్పి ఉంచేలా జాగ్రత్త పడాలని చెబుతున్నారు.ఇంటి లోపల వెచ్చదనం కోసం నిప్పు రగిల్చినప్పుడు గాలి ఆడేలా చూసుకోవాలని.. లేదంటే కార్బన్ మోనాక్సైడ్ వంటి విషవాయువుల వల్ల ప్రమాదం సంభవించవచ్చునని అంటున్నారు. వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ.. అప్రమత్తంగా ఉండటం ద్వారా ఈ చలి కాలం వచ్చే అనారోగ్యాల నుంచి మనల్ని మనం రక్షించుకోవచ్చునని చెబుతున్నారు.

# పట్లూర్ పట్టుదల ఉంటే విజయం తప్పక సాధిస్తాం, రావులపల్లి సర్పంచ్ ,శ్రీకాంత్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా;** మర్పల్లి మండలం, పట్లూర్ గ్రామంలో టోర్నమెంట్ నిర్వహించినమర్పల్లి మండల పార్టీ అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రామస్థాయి క్రికెట్ పోటీలు ముగిసాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి పట్లూరు మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ హాజరయ్యారు గెలుపొందిన ఇరు జట్లకు బహుమతులు అందించారు మొదటి బహుమతి పదివేల నగదు కప్పు ఫెరోజ్ టీంకు ఇవ్వడం జరిగింది రెండవ బహుమతి 5000 నగదు కప్పు సురేష్ టీంకు అందించారు బెస్ట్ బౌలర్గా మున్నాభాయ్ ఎంపికయ్యారు బెస్ట్ బ్యాట్స్మెన్ గా ఫిరోజ్ ఎంపికయ్యారు ఆటల పోటీల ద్వారా యువతకు మంచి పట్టుదల స్ఫూర్తినిస్తుందని తెలిపారు ఆటోలో రాణించినటువంటి వారికి మంచి గుర్తింపు కూడా ఉంటుంది సమాజంలో గౌరవం కూడా ఉంటుందని తెలిపారు కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డిమాట్లాడుతూయువకులు చదువు క్రీడలతోపాటు సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు క్రీడలు మనకు కేవలం వినోదం మాత్రమే కాదు,క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వం లక్షణాలను నేర్పిస్తుందని అన్నారు గెలిచినవారు విజేతలే కాదు,ఓడినవారు కూడా భవిష్యత విజేతలే ఎందుకంటే ఓటమి మనకు బలం నేర్పుతుంది అన్నారుఇలాంటి టోర్నమెంట్లు మన గ్రామం/ప్రాంతంలో ఐక్యతను పెంచుతాయి.యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి,ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారుక్రీడలు రాజకీయాలు, కులాలు, మతాలకతీతంగా మనందరినీ ఒకే వేదికపై కలిపే శక్తి కలిగినవి అన్నారుఈటోర్నమెంట్‌నువిజయవంతంగానిర్వహించిననిర్వాహకులకు,సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ మైనార్టీ మండల అధ్యక్షుడు షఫీ మాజీ ఎంపిటిసి అంజయ్య నాయకులు సునీల్ వికాస్ బాలేష్ రాకేష్ ప్రవీణ్ జాన్ నర్సింలు రమేష్ రాజు శ్రీకాంత్ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు




# జనవరి 1 నుండి రోడ్డు భద్రతా మాసోత్సవాలు

## రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు


## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కీలక తీర్మానాలు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు,కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది,నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్, పోలీస్,ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు,గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు,తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించి కీలక సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు,రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలన్నారు,జనవరి 01 వ తేదీ నుండి చేపట్టనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా ప్రణాళికాబద్దంగా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు,అవి ప్రజలకు చేరేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ, పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు,బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా రూపొందించాలని కోరారు.రోడ్డు ప్రమాద బాధితులకు త్వరితగతిన పరిహామందేలా చర్యలు చేపట్టాలన్నారు,ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 2023 నుండి 2025 వరకు జిల్లాలో జరిగిన యాక్సిడెంట్ లు, క్షత గాత్రులు, చనిపోయిన వారు, డ్రంక్ అండ్ డ్రైవ్ లో నమోదైన కేసులు తదితర వివరాలను ఆయన వెల్లడించారు. 2026 లో రోడ్డు ప్రమాదాలనుపూర్తిస్థాయిలో తగ్గించే దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు,ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, నేషనల్ హైవే అథారిటీ అధికారులు, రెవిన్యూ డివిజినల్ అధికారులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మున్సిపల్, పోలీస్, ట్రాఫిక్, ఆర్టీసీ, శాఖల అధికారులు పాల్గొన్నారు.



# భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి -నేడు ఆయన వర్ధంతి




విక్రమ్ సారాభాయి భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాల (శాటిలైట్స్)ను తయారు చేస్తుంది. ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది.విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు.తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు.అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు. తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగీ కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు... భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు.ఆ పిమ్మట భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (ఐఎన్‌సీఓఎస్‌పీఏఆర్) సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది.'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 30వ తేదీన పరమపదించారు.

# వైభవంగా వైకుంఠ ఏకాదశి కి ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని టిటిడి దేవాలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టిటిడి జూబ్లీహిల్స్ లోకల్ అడ్వైజ్ కమిటీ ఛైర్మన్ ఎ. వెంకటేశ్వర్రెడ్డి తెలిపారు. టిటిడి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి నేపథ్యంలో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. తెల్లవారుజామున 1.30 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు భక్తులకు ఉత్తరద్వార దర్శనం ద్వారా దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు పండ్లరసాలు, మజ్జిగ, బాదంపాలు ఉచితంగా అందిస్తామన్నారు.

# రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలు

**ఈ సీజన్‌లో ఇప్పటికే కేంద్రం నుండి 5.44 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా.**
**- గత సీజన్ కంటే 92 వేల మెట్రిక్ టన్నులు అధికంగా యూరియా అమ్మకాలు.**
**- 5 జిల్లాల్లో ఫెర్టిలైజర్ యాప్ ప్రయోగం విజయవంతం.**
**- కేవలం 9 రోజుల్లో 2,01,789 బస్తాల యూరియా యాప్ ద్వారా రైతుల కొనుగోలు.**
**- జిల్లా కలెక్టర్లతో మంత్రి, చీఫ్ సెక్రటరీ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్.**
**- యూరియా సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రానీయద్దు.**







**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 29:**రాష్ట్ర రైతులకు రబీ సీజన్ కోసం అవసరమైనంత యూరియా నిల్వ రాష్ట్ర ప్రభుత్వ వద్ద పూర్తిగా అందుబాటులో ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఫెర్టిలైజర్ (యూరియా) యాప్, యూరియా పంపిణీలపై చీఫ్ సెక్రటరీ మరియు స్పెషల్ చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ కలిసి మంత్రిగారు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ× ఈ రబీకి కేంద్ర ప్రభుత్వం మొత్తం 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు రావాల్సిన 5.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 5.70 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరుకున్నాయని వివరించారు.గత సంవత్సరం ఇదే సమయానికి 2.81 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఈ సీజన్‌లో రోజుకు సగటుగా 8,692 మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 3.72 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులు కొనుగోలు చేశారని, ఇది గత సీజన్ కంటే 92 వేల మెట్రిక్ టన్నులు అధికం అని మంత్రిగారు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వగా ఉన్నట్లు తెలిపారు.వ్యవసాయశాఖ ప్రవేశపెట్టిన ఫెర్టిలైజర్ (యూరియా) యాప్ ను ఆదిలాబాద్, మహబూబ్ నగర్, జనగామ, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాల్లో డిసెంబర్ 20 నుండి అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు ఈ ఐదు జిల్లాల్లో 82,059 మంది రైతులు యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసి 2,01,789 యూరియా బస్తాలు కొనుగోలు చేశారు. యాప్ ప్రారంభించిన కేవలం 9 రోజుల్లోనే ఈ జిల్లాల్లో రోజుకు 22,000కు పైగా బస్తాలు పంపిణీ అయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా యూరియా యాప్ అమలులో ఉన్న జిల్లాల కలెక్టర్లతో మంత్రి మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అప్పుడప్పుడు కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరిస్తున్నారని, రైతులు కూడా యూరియాయాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. యాప్ అనేది కేవలం రైతుల సౌకర్యార్థం తెచ్చినది మాత్రమే, దీని ద్వారా యూరియా అమ్మకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఇప్పటికే కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకాలు సులభంగా చేసుకోగలుగుతున్నారని, అదే దిశలో ఈ యాప్ ని తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. యాప్ అమలులో ఉన్న జిల్లాలు కాని, అమలులో లేని జిల్లాలలో కాని యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారీగా యూరియా స్టాక్, డిమాండ్, పంపిణీపై జిల్లా కలెక్టర్లు నిశితంగా పర్యవేక్షించాలని, అవసరమైతే అదనపు సేల్స్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యూరియా పంపిణీపై మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించాల్సిందిగా సూచించారు. యూరియా పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించాలని, పర్యవేక్షణలో ఎటువంటి అలసత్వం ఉండకూడదన్నారు.రాష్ట్రంలో యూరియా లభ్యతపై రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మంత్రి స్పష్టం చేశారు. అదేవిధంగా రైతుల సౌకర్యార్థం వ్యవసాయ కమిషనరేట్ లో టోల్ ఫ్రీ నెం. 18005995779 ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. అనంతరం చీఫ్ సెక్రటరీ గారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ఉదయాన్నే తెరిచేలా చర్యలు తీసుకోవాలని, స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు తెప్పించుకొని, సాయంతం జిల్లా అధికారులతో సమీక్ష చేయాలని, రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ గారు మాట్లాడుతూ.. ప్రతీరాజూ సెంటర్లలో మూడు నాలుగు కౌంటర్లు ఏర్పాటు చేయాలని, రైతుల సౌకర్యం కోసం శామియానా, త్రాగునీరు లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి, మార్క్ ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, కోఆపరేటీవ్ అడిషనల్ రిజిస్ట్రార్ చంద్రమోహన్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుండి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రకళ , జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీధర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చేయూతను అందిస్తే ఉన్నత స్థాయికి చేరుతారు..

### నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులు
### చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి.



**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా: మోమిన్ పేట/సొంత ఊరికి కొంతైనా మేలు చేయాలని ఉద్దేశంతో చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి తన సొంత గ్రామమైన బూరుగుపల్లి గ్రామ పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, షూలు, అంగన్వాడి విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు చేయూతను అందిస్తే ఉన్నత స్థాయికి ఎదిగే ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగవచ్చు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చదివి నేను ఉన్నత స్థాయికి ఎదిగానన్నారు,విద్యార్థులు చిన్నప్పటినుండి చదువుపై దృష్టి సారించి లక్ష్యాన్ని ఎంచుకొని సాధించేవరకు విశ్రమించకూడదన్నారు. నేటి సమాజంలో చదువు ద్వారానే గౌరవము గుర్తింపు లభిస్తుందని, అలాగే తల్లిదండ్రులకు సొంత ఊరుకు వేరే ప్రతిష్టలు లభిస్తాయన్నారు. నేటి గ్రామీణ ప్రాంతాల్లో యువత మత్తు పదార్థాలకు బానిస లు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన సూచించారు,గ్రామంలోని,విద్యార్థుల చదువు విషయంలో తమ యొక్క సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఏసిపి మధుసూదన్ రెడ్డి మన గ్రామ విద్యార్థుల పైన ఇంతటి సహాయ సహకారాలు అందించడం పట్ల గ్రామస్తులు తల్లిదండ్రులు, సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధితో పాటు విద్యార్థుల చదువు కోసం చేతనందిస్తున్న ఏసీబీ సేవలు నిజంగా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభు,ప్రధానోపాధ్యాయులు వీరేశం, ఉపాధ్యాయురాలు, ప్రమీల,పంచాయతీ కార్యదర్శి స్వప్న గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పట్లూర్, సేంద్రియ ఎరువులు వాడు దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం,పట్లూరు రైతు వేదికలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులు మరియు నానో డీపీ నాని యూరియా రైతులు అవగాహన సదస్సుకు కొరమండల్ ఇంటర్నేషనల్ కంపెనీ ఏరియా మేనేజర్ ప్రసాద్ , సేల్స్ ఆఫీసర్ శ్రీకాంత్ , ఏవో శ్రీకాంత్ , పాల్గొని రైతులుకు రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వాడడం మంచిదని అలాగే నేను డిఎపి నానో యురియా వాడాలని సూచించారు ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ యూరియా విషయంలో రైతులు యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని యూరియా పొందాలని అదేవిధంగా దీనివల్ల యూరియా కొరత ఉండదని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ కుమార్ , సర్పంచ్ పరుశురాం, ఉప సర్పంచ్ అఖిల్ గ్రామ మాజీ ఎంపిటిసిలు రాజ, మహేష్ , రాకేష్ ,కోరమండల్ డీలర్ సుదర్శన్ , గ్రామ వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొని రైతు వేదికలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# రాజన్న సన్నిధిలో ఆస్ట్రేలియా ఎంపీ అభ్యర్థి యారాల హరిత.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామిని, భీమేశ్వర స్వామిని దక్షిణ ఆస్ట్రేలియాలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో లిబరల్ పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న యారాల హరిత కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా పరకాల మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యారాల ఆదిరెడ్డి సతీమణి అయిన హరిత ఆస్ట్రేలియాలో స్థిరపడినప్పటికీ తన పుట్టిన గడ్డపై మమకారంతో పాటు దైవచింతనతో రాజన్నను దర్శించుకోవడం జరిగినది. రాజన్న ఆలయానికి చేరుకున్న యారాల హరిత దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం అర్చకులు యారాల హరిత దంపతులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా యారాల హరిత మాట్లాడుతూ,2026 మార్చి నెలలో జరిగే ఆస్ట్రేలియా పార్లమెంట్ ఎన్నికలలో తాను విజయం సాధించాలని తన ఇలవేల్పైన రాజన్నను వేడుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఒక తెలుగు మహిళగా విదేశీ గడ్డపై అత్యున్నత స్థాయికి చేరుకొని స్వదేశానికి, పుట్టిన గడ్డకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావడమే తన లక్ష్యమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.



**ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఖైరతాబాద్ డిస్టిక్ నూతన డిసిసి ప్రెసిడెంట్ గా నియమితులైన మోతే రోహిత్ ని ఖైరతాబాద్ అబ్జర్వర్ భీమ గాని సౌజన్య మరియు వినోద్ ఈరోజు గాంధీభవన్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## మల్లారం జిపి కార్యాలయ ఆవరణలో స్టడీ సర్కిల్ ఏర్పాటు.

## మల్లారం గ్రామ సర్పంచ్ సంగెం అర్పిత-వీరారెడ్డి.



వేములవాడ టౌన్, (ప్రజాబలం), సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలో నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచ్ సంగెం అర్పిత గ్రామంలో ప్రస్తుతం ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులను వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రతిరోజు సాయంత్రం సమయంలో స్టడీ సర్కిల్ గా మారుస్తున్నట్లు పేర్కొన్నారు. మల్లారం గ్రామంలో ఉన్న యువకులతో, సామాజిక సంఘాలతో, గ్రామానికి చెందిన ఉద్యోగులు, ఉన్నత విద్యావంతులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సమావేశానికి హాజరైన అందరి సభ్యుల ఆలోచనలు స్వీకరించిన తర్వాత గ్రామంలో విద్యను అత్యున్నతమైన స్థాయిలో తీర్చిదిద్దడానికి గ్రామంలో ఉన్న తల్లిదండ్రులు, ప్రజలందరూ చేయూత అందించాలని కోరారు. మల్లారం గ్రామంలో ఉన్న విద్యార్థులు అందరినీ సాయంత్రం పూట ఐదు గంటల నుండి 6 గంటల వరకు ఇద్దరు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు వారు పాఠశాలలో పాఠ్యాంశాలలో వచ్చే సందేహాలను నివృత్తి చేయడానికి ఈ స్టడీ సర్కిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ తెలిపారు.

# వేములవాడలో ముందస్తు ఆశ వర్కర్ల అరెస్టును ఖండించిన సిఐటియు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ అర్బన్, రూరల్ మండలాలకు సంబంధించిన ఆశ వర్కర్లను ఉదయం నాలుగు గంటల నుండి 11 గంటల వరకు ఆశ వర్కర్లను పోలీస్ స్టేషన్ కు తరలించి గంటల తరబడి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే ఆశ వర్కర్ల కోరికలను నెరవేర్చాలి తప్ప ఈ రకంగా ఆశా వర్కర్లను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కూర్చోబెట్టి అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే ఆశా వర్కర్లకు గరిష్ట వేతనం, కనీస భద్రత, కనీస బీమా సౌకర్యం, వంటి ఖర్చులు తదితర డిమాండ్లు పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం, పోలీస్ శాఖ వారికి ఆదేశాలు జారీ చేయాలని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా సిఐటియు డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్, ఆశ వర్కర్లు బాస లత, పాక ఉమా, గుమ్మడి జయశీల, దమ్మలత, రేణుక, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 428 అర్జీలు

తిరుపతి, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ఖఉఖీ ) కార్యక్రమానికి 428 అర్జీలు అందాయి. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) నిర్వహించడం జరిగినది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివ శంకర్ నాయక్, సుధారాణి, రోజ్మాండ్ లు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, అనంతరం ఆన్లైన్ నమోదు తో సిబ్బంది అర్జీదారులకు రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ -270, పంచాయతీ రాజ్-40, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-29, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్-1, రిజిస్ట్రేషన్ శాఖ-3, సివిల్ సప్లైస్ -4, మెప్మా- 1, సోషల్ వెల్ఫేర్ -1, స్కిల్ డెవలప్మెంట్- 1, విద్యుత్ శాఖ- 3, పాఠశాల విద్యాశాఖ- 3, వ్యవసాయ శాఖ-2, కో-ఆపరేటివ్ సొసైటీస్-1, ఎండోమెంట్- 2, సెర్ప్ ?19, పోలీస్ ? 20, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ? 2, పబ్లిక్ హెల్త్ అండ్ ఫామిలీ వెల్ఫేర్ ? 3, జిల్లా సహకార ఆరోగ్య సేవలు ? 1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ ? 8, సమగ్ర శిక్షా అభియాన్ ? 1, గ్రామీణ నీటి సరఫరా ? 2, టిటిడి ? 5, టూరిజం ?1, రవాణా శాఖ ?1, బ్యాంక్ ? 1, నీటి వనరులు ? 1, కార్మిక శాఖ ? 1, ఏ పి ఎస్ ఆర్ టి సి ? 1, మొత్తం 428 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి...

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## పారిశుద్ధ్య వాహనాలను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య,టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు,

సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు గాను రూ.40 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన నాలుగు పారిశుద్ధ్య వాహనాలను (ట్రాక్టర్లు) మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, ప్రారంభించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు,వారి పని మరింత సులభంగా,వేగంగా సాగేందుకు ఆధునిక వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.

ఈ వాహనాల ద్వారా చెత్త సేకరణ, తరలింపు పనులు మరింత సమర్థవంతంగా జరుగుతాయన్నారు.అదేవిధంగా, సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 400 పైచిలుకు మునిసిపల్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ,ఆ బీమా పాలసీలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి సంబంధిత సిబ్బందికి పంపిణీ చేశారు.పారిశుధ్య సిబ్బంది తమ విధులను నిర్వర్తించే సమయంలో ఎదురయ్యే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు,పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదవశాత్తు తాత్కాలిక వైకల్యం,శాశ్వత వైకల్యం కలిగిన లేదా మరణించిన సందర్భాల్లో ఈ ప్రమాద బీమా పాలసీ ద్వారా బాధితుడు లేదా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు,ఈ ప్రమాద బీమా సౌకర్యం ద్వారా సిబ్బందికి భద్రతా భావం పెరుగుతుందని, వారి కుటుంబాలకు కూడా భరోసా కలుగుతుందని నిర్మలా జయప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం, భద్రత పట్ల ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు,

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు.

తిరుపతి, నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 15 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ కమిషనర్ ను కోరారు. లక్ష్మీపురం కూడలిని ప్రారంభించాలని, చెత్త వేయకుండా గేట్ ఏర్పాటు చేయాలని, సచివాలయం రోడ్డు అక్రమణలు తొలగించాలని కార్పొరేటర్ ఎస్.కె.బాబు ఫోన్ ద్వారా కోరారు. కాగా రవీంద్ర నగర్ రెండవ క్రాసులో పెండింగ్ లో ఉన్న రోడ్డు పూర్తి చేయాలని, సుబ్బారెడ్డి నగర్ నందు కాలువలు సరిగా లేక మురుగునీరు ఇండ్లలోకి వస్తున్నాయని, హౌసింగ్ బోర్డు కాలనిలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, సంజీవనగర్ లోని పెద్ద కాలువ వద్ద గ్రిల్స్ లేక ప్రమాధకరంగా ఉందని, స్కావేంజర్స్ కాలనీ వద్ద ఉన్న చికెన్ షాప్ వ్యర్థాలు కాలువలో వేయడం వలన ఇబ్బందిగా ఉందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, తుడా అపార్ట్మెంట్ వద్ద అనదికారికంగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు అపాలని, సంజయ్ గాంధీ కాలనిలో అనదికారికంగా నాలుగు అంతస్థుల భవనం నిర్మిస్తున్నారు చర్యలు తీసుకోవాలని, ప్రకాశం మునిసిపల్ పార్క్ పరిసరాల్లో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, సప్తగిరి నగర్ శివశక్తి కళ్యాణ మండపం వద్ద, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ లో భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని, రవీంద్ర నగర్ లో తెలుగుగంగ లైన్ వేశారు కనెక్షన్ ఇవ్వలేదని, సుందరయ్య నగర్ లో గుంతలు పూడ్చి రోడ్లు వేయాలని కోరారు.

# కుకట్‌పల్లి అల్విన్ కాలనీలో అక్రమ నిర్మాణాలు: రెవెన్యూ శాఖ పనితీరుపై అనుమానాలు



**కూకట్పల్లి ( ప్రజాబలం ప్రతినిధి )** కుకట్‌పల్లి అల్విన్ కాలనీ, ఫేజ్-2 పరిధిలోని సర్వే నెం.336 ప్రభుత్వ భూమిపై గత మూడు నెలలుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు రెవెన్యూ శాఖ పనితీరుపై తీవ్ర అనుమానాలను కలిగిస్తున్నాయి. ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా గుర్తు తెలియని వ్యక్తి అక్కడ అక్రమంగా షెడ్ నిర్మాణం చేపట్టడం స్థానికులను ఆందోళనకు గురి చేస్తోంది.నిర్మాణం చేస్తున్న వ్యక్తిని కాలనీ వాసులు ప్రశ్నించగా, అది చర్చ్ నిర్మాణం కోసం అని చెప్పినట్లు సమాచారం. అయితే అదే స్థలంలో ఇప్పటికే 40 సంవత్సరాలుగా చర్చ్ ఉన్నప్పటికీ, మరో నిర్మాణం ఎందుకు చేపడుతున్నారన్న ప్రశ్నకు అతడు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయాడు.ఈ వ్యవహారంపై స్థానికులు కుకట్‌పల్లి ఎం ఆర్ ఓ కి ఫిర్యాదు చేయగా, చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. దీనిపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అగస్టిన్ పోలీసులతో కలిసి జే సి బి తో సంఘటనా స్థలానికి చేరుకుని నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేసి, అక్రమ షెడ్‌ను తొలగించాలని ఆదేశిస్తూ కొంత గడువు ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.కానీ ఆ గడువు అక్రమాన్ని అరికట్టడానికి కాకుండా, నిర్మాణాన్ని పూర్తిచేసుకునేందుకు ఉపయోగపడిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా 'స్టాప్' అన్నట్టే కనిపించినా, ఆచరణలో మాత్రం ప్రభుత్వ భూమిపై అక్రమ షెడ్ పూర్తి కావడం రెవెన్యూ శాఖ నాటకాన్ని బట్టబయలు చేస్తోందని స్థానికులు విమర్శిస్తున్నారు.ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారుల మౌనం అనేక అనుమానాలకు తావిస్తోందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. అక్రమ నిర్మాణాన్ని వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో పాటు న్యాయపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.



# అధికార కాంగ్రెస్ పార్టీని మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో బొంద పెట్టాలి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** ప్రపంచ వ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచిన మణికొండకు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. జనాభా ప్రాతిపదికన జరిగిన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ నార్సింగి కన్నా ఎక్కువ జనాభా ఉన్న మణికొండకు రెండు డివిజన్లు కేటాయించడంతో పాటు మణికొండ పేరుకు మచ్చ తెస్తూ, పుప్పాలగూడ పేరు మొత్తానికి లేకుండా చేస్తూ, మణికొండలో నూతనముగా నిర్మించిన ఆఫీస్ భవనానికి నార్సింగ్ సర్కిల్ పేరు తగిలించడం తీవ్ర అన్యాయం చేసినట్టే. ప్రస్తుత కాలంలో దేశాన్ని ఏలుతున్న జాతీయ రాజకీయ పార్టీ మరియు రాష్ట్రములో ఏలుబడి కావిస్తున్న రాజకీయ పార్టీలు జతకుడి గత ఐదు సంవత్సరములు మణికొండను పాలు పంచుకొని పాలన సాగించి ఓరుగ బెట్టినది ఏమీలేదని అందుకు తోడు మణికొండ పేరు లేకుండా జరిగిన పరిణామాలకు స్థానిక కాంగ్రెస్ నాయకుల అసమర్ధతనే కారణమని, అందుకు ప్రతీకారంగా రాబోయే తరుణములో కానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో మణికొండ ప్రజానీకం ముక్త కంఠంతో ఓటు రూపంలో అధికారిక కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బండమీది మల్లేష్, బొడ్డు శ్రీధర్, చెరుకూరి బాలాజీ, సంపత్, సుమన్, నరేష్, మహేందర్ తది తరులు మణికొండ స్థానిక ప్రజానీకానికి పిలుపునిచ్చింది.

## విద్యా శ్రీ హై స్కూల్లో నిర్వహించిన ఎక్స్పో కార్యక్రమం



జియాగూడ విద్యా శ్రీ హైస్కూల్లో నిర్వహించిన ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఉల్కుందాకర్ నర్సింగ్ రావు ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు వివిధ వేషధారణలతో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్యామ్ వేర ప్రిన్సిపల్ వెంకటేష్ స్కూల్ ఉపాధ్యాయులు 8వతరగతి విద్యార్థిని భార్గవి ప్రియ ఆరో తరగతి విద్యార్థిని సాహితీ ప్రియా జియాగూడ డివిజన్ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న , శ్రేయాన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు

# సోమేశ్వర ఆలయంలో కేంద్ర మంత్రి నిర్మల ప్రత్యేక పూజలు

కోవూరు పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం కవిటం గ్రామంలో నూతనంగా నిర్మాణంలో ఉన్న శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ స్థానిక శాసనసభ్యులు శ్రీ పితాని సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన మంత్రి, పాత శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి, ఆలయ అభివృద్ధి పనులపై అధికారులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు.

# కూచిపూడి నృత్యంలో గిన్నిస్ రికార్డ్ సృష్టించిన కానుకంటి శ్రావణి వంజరి



**హైదరాబాద్, డిసెంబర్ 28 (ప్రజాబలం ప్రతినిధి)** తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక అయిన కూచిపూడి నృత్యం ప్రపంచ యవనికపై మరోసారి సగర్వంగా నిలిచింది. నగరంలోని గచ్చిబౌలి వేదికగా శనివారం (డిసెంబర్ 27, 2025) జరిగిన భారీ నృత్య ప్రదర్శనలో తన అద్భుతమైన నాట్య కౌశలంతో కానుకంటి శ్రావణి వంజరి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకున్నారు. శాక్మయ నృత్యం పట్ల ఆమెకున్న అంకితభావం, నిరంతర సాధన ఈ అరుదైన గౌరవానికి దారితీశాయి. ప్రదర్శనలో శ్రావణి చూపిన హావభావాలు, లయబద్ధమైన పాదఘట్టనలు వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. కూచిపూడి సంప్రదాయాన్ని ఏమాత్రం పక్కన పెట్టకుండా, అత్యంత కఠినమైన ముద్రలను సైతం అలవోకగా ప్రదర్శించి గిన్నిస్ ప్రతినిధుల ప్రశంసలు అందుకున్నారు. గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన ఈ చారిత్రాత్మక ఘట్టం తెలుగు రాష్ట్రాల కళా వైభవాన్ని చాటిచెప్పింది. ఈ ఘనత సాధించిన అనంతరం శ్రావణి మాట్లాడుతూ.. ప్రపంచ రికార్డు సాధించడం నా జీవితాశయం. ఇది నా ఒక్కదాని కృషి మాత్రమే కాదు. నాకు విద్య నేర్పిన గురువుల శిక్షణ, ప్రతి అడుగులోనూ నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రుల ఆశీస్సులు, స్నేహితుల తోడ్పాటు వల్లే ఈ విజయం సాధ్యమైంది అని సంతోషం వ్యక్తం చేశారు. ప్రాచీన కళలను ఆదరించడం, వాటిని భవిష్యత్ తరాలకు అందించడం మనందరి బాధ్యత అని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలుగు కళాకారిణి అంతర్జాతీయ స్థాయిలో రికార్డు సృష్టించడం పట్ల వంజరి సామాజిక వర్గ ప్రముఖులు మరియు పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శ్రావణి సాధించిన ఈ విజయం యువ కళాకారులకు దిక్సూచిగా నిలుస్తుందని కళాభిమానులు కొనియాడుతున్నారు.

# క్రీస్తు జయంతి జూబ్లీ ముగింపు వేడుకలు

**కరుణగిరిలో ఆదివారం సాయంత్రం మూడు గంటల నుండి ప్రారంభం**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి హాజరైన మత గురువులు**

**ప్రత్యేక ప్రార్ధనలు కోసం ముస్తబు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్రం**









**ఖమ్మం ప్రతినిధి (ప్రజాబలం)** ఖమ్మం క్రీస్తు ప్రభువు భూలోకానికి వచ్చి 2025 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా క్రైస్తవ మత పెద్ద ఆయన పోపు ఈ సంవత్సరానిని జూబ్లీ సంవత్సరముగా ప్రకటించి సంవత్సరం మొత్తం వేడుకలు నిర్వహించాలని పిలుపునిచ్చిన దానిలో భాగంగా ప్రపంచం మొత్తం ఈ వేడుకలను నిర్వహించినది ప్రపంచం మొత్తం ఈ వేడుకలను క్రైస్తవ సోదరులు నిర్వహించినారుఇందుకోసం ఈ సంవత్సరం కాలం వివిధ విభాగాలు వేడుకలను నిర్వహించినారు. క్రైస్తవ గురువులు, మటకన్యలు బ్రదర్లు మహిళలు ,యువత, గృహస్థ క్రైస్తవులు, లిజన్ ఆఫ్ మేరీ, అనేక విభాగాలు ఈ యొక్క వేడుకలను నిర్వహించి ఈ ముగింపు వేడుకలకు సిద్ధపడినారు ఈ ప్రత్యేక ప్రార్థనలు ప్రపంచంలో ప్రపంచంలో లో శాంతి సమాధానాలు కలిగి ఉండాలని సమాజంలో హింసలకు తావు లేకుండా యుద్ధాలు కరువులు లేకుండా ప్రజలంతా సోదర భావన తో కక్షలు అసూయ ద్వేషాలు లేకుండా గడపాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని ప్రత్యేక ప్రార్థనలు సమిష్టి దివ్య పూజ నిర్వహించారు ఈ సందర్భంగా క్రైస్తవ సర్పంచులుగా ఉప సర్పంచులుగా గెలిచిన వారిని 25 సంవత్సరములు గా ఉపదేశులు గా సేవలందించిన వారికి ఘన సన్మానము చేసినారు విశ్వ ఈ కార్యక్రమ అధినేతగా ఖమ్మం నేత్రాసన పీఠాధిపతి డాక్టర్ శ్రీశ్రీశ్రీ సాగిలి ప్రకాష్ నిర్వహించినారు వీరితోపాటు ముఖ్యులైన ఫాదర్ లు ఐజాక్ ఫాదర్ సురేష్ ఫాదర్ విజయ్ ఫాదర్ కొమ్ము అంతోని ఫాదర్ జార్జీస్ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్ వికార్ జనరల్ తప్పట శౌరి వివిధ చర్చిలకు సంబంధించిన ప్రతినిధులు విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరము సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు వివిధ ప్రాంతాలలో చేయబడిన కార్యక్రమాల ఫొటోస్ ప్రదర్శించారు

# ఎర్నాకుళనీ ఎక్స్ ప్రెస్ అగ్నిప్రమాదంపై స్పందించిన హోం మంత్రి అనిత

అనకాపల్లి ఎర్నాకుళనీ ఎక్స్ ప్రెస్ అగ్నిప్రమాదంపై హోం మంత్రి అనిత స్పందించారు. మంత్రి అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో ఒకరు చనిపోవడం బాధాకరం. గాయాలు అయిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఘటన లో చనిపోయిన వ్యక్తి విజయవాడకు చెందిన సుందర్ (70) గా గుర్తించారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 29:**జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (115) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఆన్ లైన్ లా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే క్లియర్ చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సిఎంఓ ప్రజావాణి పెండింగ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్



**ఖమ్మం ప్రతినిధి డిసెంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం భైరవుని పల్లి గ్రామానికి చెందిన కనక బండి నారాయణ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. సోమవారం నాడు జరిగిన వారి దశదినకర్మ కార్యక్రమాల్లో పాల్గొన్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 1992-93 లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఏర్పడిన గొర్రెల సంఘాల నేపథ్యంలోనే మురళీకృష్ణ గొర్రెల పెంపకం దారుల సంఘం భైరవునిపల్లి ఏర్పడిందని, సంఘం ఏర్పాటుకు కనక బండి నారాయణ గారు చేసిన కృషి మరువలేనిదని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. నేను చిన్నవాడిని అయినప్పటికీ ఇలాంటి పెద్దలంతా సహకరించడం వల్లనే ఆరోజున నేను జిల్లా అంతటా తిరిగి సంఘాల అభివృద్ధి కొరకు పాటుపడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కనక బండి వెంకటేశ్వర్లు కనక బండి రమేష్, రెడ్డి బోయిన సత్యనారాయణ, మల్లె బోయిన ఉపేందర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బుర్ర కృష్ణ మల్లెబోయిన శ్రీనివాస్, మన్నె కృష్ణ తెలగొర్ల లింగస్వామి, రాసాల కనకయ్య, కనక బండి కనకరాజు, చంద్రకాని మధు నూక చిన్న నాగయ్య, మల్లె బోయిన గోవిందరావు, మరియు తదితర యాదవ బంధువులు మిత్రులు పాల్గొన్నారు

## పంట వేయడానికి ఇబ్బందిగా మారిన కరెంటు స్తంభాలు

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** నియోజకవర్గంలోని పుల్కల్ మండల కేంద్రంలో, పుల్కల్ గ్రామానికి చెందిన మన్నే మల్లమ్మ, విట్టల్,అనే రైతు భూమి సర్వేనెంబర్111/ఆ లో 2.0200, రెండు ఎకరాల రెండు గుంటల పొలంలో, విద్యుత్ స్తంభాలు,పంట పొలంలో పక్కకు వంగడంతో, పంట వేయడానికి ఇబ్బందికరంగా మారిన కరెంటు స్తంభాలకు సిమెంట్ రాలిపోయి, స్తంభం లోపల ఉన్న ఐరన్ రాడ్స్ పైకి చేరడంతో వర్షాకాలంలో వరి పంట వేసినాక పొలంలో దిగితే కరెంట్ షాక్ కొట్టడంతో, రైతు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారుల తీరుపై, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, రైతులు మన్నె మల్లమ్మ, మన్య నర్సమ్మ, మన్య పోచయ్య, మన్నె సోమేశ్వర్ మన్నె విట్టల్, తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, కరెంటు స్తంభాలను మార్చాలని వారు కోరుతున్నారు.....

## మంచినీటి సరఫరా కోసం వినతి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 29 డిసెంబర్ 2025**మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగుడ పాత గ్రామంలోని దుర్గా నగర్ కాలనీలో గత వారం రోజులుగా త్రాగు నీళ్లు రావడం లేదని స్థానికులు ఆవేదన చెందుతు సంబంధిత జల మండలి అధికారులను గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, బండమీది మల్లేశ్, సంతోష్, రాజ్ కుమార్ లు కలిసి సమస్యను పరిష్కరించమని కోరడం అయినది. అందుకు సంఘీభావంగా సీతారాం ధూళిపాళ, మాజీ కౌన్సిలర్ పద్మారావు, ఉపేందర్నాథ్ రెడ్డి, సముద్రాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు, అందుకు జలమండలి అధికారులు సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా నీటి సరఫరా చేస్తామని తెలియ జేసినారు.

## ఉపాధిహామీ పథకంకు మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలి

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాకూరి వెంకటేశం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**ఆదివారం నాడు జోగిపేట, పట్టణంలో కాంగ్రెస్ పార్టీ, కార్యాలయము నుండి,గాంధీ పార్క్ వరకు,ర్యాలీగా వెళ్ళి, జాతీయ ఉపాధి హామీ పథకం పెరు మార్పు గురించి,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున నిరసన కార్యక్రమము చేపట్టారు,ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాకూరి వెంకటేశం, మాట్లాడుతూ దేశములో యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ, పథకంను, ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం, మహాత్మాగాంధీ పేరు తొలగించి మహాత్ముణ్ణి అవమానపరిచారు అన్నారు ఈ పథకాన్ని శాశ్వతముగా తీసివేసి, గ్రామీణ కూలీల పొట్టకొట్టాలి అని చూస్తున్నారు అన్నారు, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మనసు మార్చుకొని, గ్రామీణ కూలీల కోసం పథకాన్ని యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ,పథకంగా కొనసాగించాలి, అని డిమాండు చేశారు,ఈ కార్యక్రమములో మార్క్ పెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్,మాజీ కౌన్సిలర్స్ సురేందర్ గౌడ్,దాకూరిశంకర్,నాగరజు నాని,పట్లోల్ల



ప్రవీణ్,పిట్ల లక్ష్మణ్,చందర్, శరత్ బాబు, ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు, యాదయ్య ఖలీద్, నాయకులు దాకూరి శ్రీనివాస్, కోశికే,రాజశేఖర్, గుర్రపు కృష్ణ,బేగారి అనిల్,జీషాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం,ప్రవీణ్,మండల పార్టీనాయకులు,నూతశీనగా,ఎన్నికైన సర్పంచులు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు..

## బెల్ట్ షాపులు బంద్ చేస్తే ఎట్లా.?

### ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డి

### సర్పంచ్,ఎక్సైజ్ శాఖ సిఐ,సాగర్రెడ్డి, ఫోన్ సంభాషణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 29 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** బెల్ట్ షాపులను బందు చేస్తే ప్రభుత్వం ఎట్లా నడుస్తుందని, పుల్కల్, మండలంలోని లక్ష్మీ సాగర్ సర్పంచ్ లక్ష్మణ్ తో, జోగిపేట ఎక్సైజ్ సీఐ, సాగర్ రెడ్డి, చెరవాణిలో సంభాషించారు, ప్రభుత్వంలో మీరు ఒక భాగస్వాములే, మీరు ఇలా మాట్లాడితే, ప్రభుత్వానికి రెవెన్యూ ఎలా సమకూరుతుందని అన్నారు, దానికి సర్పంచి, బెల్ట్ షాపులు మా గ్రామంలో నడవక, మూడు సంవత్సరాలు అవుతుందని, ఇప్పుడు కొత్తగా బెల్ట్ షాపులు తెలిస్తే మంచిది కాదని, సర్పంచ్ చరవాణిలో ఎక్సైజ్ సీఐ, సాగర్ రెడ్డితో మాట్లాడారు, మా గ్రామానికి బస్సులు రాక ఎన్నో సంవత్సరాలు అయింది కానీ, దాని మీద శ్రద్ధ లేదు కానీ, యువతను చెడగొట్టడానికి మాత్రం, బెల్ట్ షాపులు తెరవడం, ఎంతవరకు సమంజసం అని, ఎక్సైజ్ సీఐతో సర్పంచి వాగ్విదానికి దిగారు, బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేస్తే, ఎక్సైజ్ శాఖ సిఐ ఇలా మాట్లాడడం ఏమిటని, సర్పంచ్ విస్తూ పోయాడు, దీంతో చేసేది ఏమీ లేక, సర్పంచ్ లక్ష్మణ్, ఎక్సైజ్ సీఐ, వాయిస్ ను, మీడియాకు అందజేశారు.

## సుజాతమ్మ స్థాయికి మించి మాట్లాడకు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 29 డిసెంబర్ 2025**మురికి కాలువ సుజాతమ్మ స్థాయికి మించి మాట్లాడే ముందు తెలుసు కోవలసిన విషయం ఏమిటంటే తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కె.సి.ఆర్ ఉప్పల్ భగత్, హైదరాబాద్ లో కోట్ల రూపాయల విలువ గల 5 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆర్యవైశ్య మహాసభ కమిటీ వారికి కేటాయించిన సంగతి నీకు తెలుసా ? తెలిసుంటే నువ్వు ఓరుగ బెడుతున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ నుండి నిధులు విడుదల చేసి కుల సోదరులకు మంచి చేసే బుద్ధి, జ్ఞానం మాత్రం నీకు లేదు. కనీసం రెండు సంవత్సరాల నుండి నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు మీరు, మీ ప్రభుత్వం ఏమి చేసినారో కాస్త ఆలోచించు మురికి కాలువ సుజాత. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మూడు అసెంబ్లీ ఎన్నికలకు 2014, 2018, 2023 లో మీ కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు కూడా ఆర్య వైశ్యులకు కేటాయించలేదన్న సత్యం తెలుసుకో మురికి కాలువ సుజాత, అందుకు ప్రతీకారంగా మీ కాంగ్రెస్ నాయకులను మీ చెప్పుతో కొట్టుకో లేదంటే నీ చెప్పుతో నువ్వే కొట్టుకొని ప్రాయక్షిత్యం చేసుకో మురికి కాలువ సుజాత. పేరుకు పెద్ద ఉరికి దిబ్బ మాదిరి ఆర్య వైశ్య కార్పొరేషన్ పదవి నువ్వు తీసుకొని ఓరుగ బెట్టినది ఏమీలేదని, పదవి కాలం తొందరలో ముగుస్తుంది కావున మళ్ళీ ఇంకొక్క సారి పదవి కాలం పొడిగించు కోవాలని డ్రామాలు చేస్తున్నవా మురికి కాలువ సుజాతమ్మా అని ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ మహిళా నాయకురాళ్ళు రూపారెడ్డి, బిందూ, దేవిప్రియ, అనుషా, అంజలి, రేఖ, పద్మారెడ్డి, సత్యవేణి సత్యదేవి తది తరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులతో వంటలు ,జిల్లా కలెక్టర్ ఫైర్

ఒంగోలు ప్రకాశం జిల్లా తర్లుపాడు మండలం లోని వసతి గృహం విద్యార్థినిలతో కలెక్టర్ రాజాబాబు ఫోన్లో మాట్లాడారు. వసతి గృహంలో వంటలను విద్యార్థుల చేత చేయిస్తున్న విషయం సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాస్టల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలా ముందు ఎమ్మెల్యే కలెక్టరు కి ఫోన్ కాల్ చేసి స్వయంగా మాట్లాడించారు. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.

## జిల్లా వ్యాప్తంగా 773 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం

### మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం డిసెంబర్ 29:**జిల్లాకు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వలు ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ రోజు వరకు 773 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రతి సేల్ కౌంటర్ వద్ద షామియానా మరియు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉదయం 6.00 గంటల నుండి కౌంటర్ వద్ద యూరియా సేల్స్ ప్రారంభించాలని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు సాగుకు సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని కలెక్టర్ రైతులకు భరోసానిచ్చారు. యూరియా పంపిణీపై సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు ఎవరైనా యూరియా సరఫరాలో సమస్యలు ఎదుర్కొంటే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు.

# ప్రజావాణికి 39 అర్జీలు

## ప్రజావాణి సమస్యల పరిష్కార వేదికగా

## నిలవాలి:జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి ప్రజావాణి కార్యక్రమము ప్రజా సమస్యల పరిష్కార వేదికగా నిలవాలని అందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకుసూచించారు కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డి ఆర్ వో పద్మజారాణిలతో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు,ఆసరా పింఛన్లు ఉద్యోగ కల్పన,తదితర అంశాలతో పాటు వంచాయంతీరాజ్ ఇంజనిరింగ్, విద్యుత్ వ్యవసాయ,హార్టికల్చర్, విద్య, హౌసింగ్,లేబర్,పి డబ్ల్యూ డి,మిషన్ భగీరథ, మున్సిపల్,పోలీస్,మైనారిటి వెల్ఫేర్ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకుఆదేశించారు.ప్రజావాణి లో 39 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని అర్జి దారుల సమస్యలను వేగ వంతంగా పరిష్కరించాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి ఆర్ ఓ పద్మజారాణి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు పాల్గొన్నారు .

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### 146 దరఖాస్తుల రాక



**రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ – 29 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రజావాణి అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 146 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 69, జిల్లా పంచాయతీ అధికారి, గృహ నిర్మాణ శాఖకు 13 చొప్పున, ఉపాధి కల్పన అధికారికి 9, ఎండీ సెస్ 8, జిల్లా సంక్షేమ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 4 చొప్పున, జీజీహెచ్ సూపరింటెండెంట్, డీసీఎస్ఓ డీఈఓ, నీటి పారుదల





శాఖకు 2 చొప్పున, సీపీఓ, డీఏఓ, ఈఈ పీఆర్, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, ఎంపీడీఓ ముస్తాబాద్, వేములవాడ, ఎల్లారెడ్డిపేట, డీఆర్డీఓ, డీఎస్ సీడీఓ, డీటీఓ, డీవైఎస్ఓ, లీడ్ బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ, జడ్పీ ఆఫీస్, ఎస్డీసీకి ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# అర్చక చైతన్య యాత్ర...

### అర్చక సమస్యలు కచ్చితంగా తీరుస్తాం

### టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి పిఎస్ఆర్ గార్డెన్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం తెలంగాణ రాష్ట్రం మరియు ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి,సిద్దిపేట,మెదక్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో దూపదీప నైవేద్య అర్చక సమస్యలపై అర్చక చైతన్య యాత్ర చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు,వారికి అర్చక సంఘం తరపున అర్చక సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఇందులో ఉద్యోగ భద్రత,కనీస వేతనం ప్రభుత్వ పథకాలలో చోటు, ఇందిరమ్మ ఇల్లు తదితర విషయాలు అడగడం జరిగింది, మరియు అర్చకులు ర్యాలీగా వెల్లి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కి అర్చక సంస్థలపై వినతిపత్రం సమర్పించినారు,టీజేఏసీ చైర్మన్ మాట్లాడుతూ అర్చక సమస్యలు కచ్చితంగా తీరుస్తామని సీఎం దృష్టికి తీసుకుపోతామని తెలిపారు.ఇందులో భాగంగా సంగారెడ్డి అధ్యక్షులు మడుపతి అడివయ్య స్వామి, మెదక్ జిల్లా అధ్యక్షులు శలాక రాజేశ్వర్ శర్మ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు చాడనంద బాల శర్మ మరియు కార్యదర్శులు, శ్యామ్ సుందర్ శర్మ, వీరభద్రయ్య స్వామి, చిదిరే రాజశేఖర్ శర్మ కోశాధికారులు.ఎం శంభు ప్రసాద్ స్వామి, ప్రవీణ్ శర్మ, రాజ మనోహర్ శర్మ. మహేష్ స్వామి మరియు రాష్ట్ర బాధ్యులు నియోజకవర్గ కన్వీనర్లు మండల కన్వీనర్లు మూడు జిల్లాల అర్చకులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు.







**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ప్రముఖ శైవ క్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం మరియు బద్ది పోచమ్మ ఆలయాలలో సోమవారం రోజున భక్తుల రద్దీ నెలకొంది. రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా రాజన్న భక్తులకు భీమేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించడం జరుగుతుంది. సోమవారం రోజున తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సైతం రాజన్నను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ పరిసర ప్రాంతాలు మొత్తం జనసంద్రంగా మారినాయి. త్వరలో జరగనున్న మేడారం సమ్మ క్కసారాలమ్మ జాతర నేపథ్యంలో మేడారం వెళ్లే భక్తులు ముందుగా వేములవాడ రాజన్నను దర్శించుకోవడం తరతరాల నుండి ఆనవాయితీగా వస్తున్న విషయం అందరికీ సుపరిచితమే. అందులో భాగంగానే సోమవారం రోజున భక్తుల రద్దీ నెలకొంది. భక్తులు స్వామివారికి కోడెముక్కులు, కుంకుమ పూజలు, అభిషేకాలు, కళ్యాణం, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకొని తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం అనంతరం భక్తులు శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించడం జరిగింది. దీనితో బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. భక్తుల రద్దీకి తగిన విధంగా రాజన్న ఆలయ ఈవో రమాదేవి క్యూలైన్లో ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించడం జరిగింది. భారీ సంఖ్యలో వేములవాడకు చేరుకున్న భక్తుల సౌకర్యార్థం రాజన్న ఆలయ ఈవో రమాదేవి ఆదివారం రాత్రి మరియు సోమవారం రాత్రి అనగా 24 గంటల పాటు రెండు ఆలయాలను భక్తుల దర్శనార్థం తెరచి ఉంచడం జరుగుతుందని ఆలయ ఈవో పేర్కొన్నారు. క్యూలైన్లో ఉన్న భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారుగా ఒక్కొక్కరికి మూడు గంటల సమయం పట్టింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com